RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 11 పేజీలు - 08 మంగళవారం 09 డిసెంబర్ 2025

## గ్లోబల్ సమ్మిట్‌లో రోబో ప్రత్యేక ఆకర్షణ

**- సిఎం రేవంత్‌కు ఆహ్వానం పలికిన రోబో**

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 8:** భారత్ ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 ప్రారంభమైంది. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయితే ఈ గ్లోబల్ సమ్మిట్‌లో రోబో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వచ్చిన అతిథులకు స్వాగతం పలకడంతో పాటు గ్లోబల్ సమ్మిట్ లక్ష్యాలను అందరికీ వివరిస్తోంది రోబో. ఇక గ్లోబల్ సమ్మిట్‌కు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా రోబో హాయ్ అంటూ పలకరించింది. తిరిగి ముఖ్యమంత్రి కూడా రోబోకు హాయ్ చెబుతూ ముందుకు సాగారు. గ్లోబల్ సమ్మిట్‌లో ఈ రోబో అందరినీ ఆకట్టుకుంటోంది. అలాగే గ్లోబల్ సమ్మిట్‌లో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సీఎం పరిశీలించారు. ముఖ్యమంత్రితో సినీ నటుడు నాగార్జున కూడా ఉన్నారు. అతను ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గ్లోబల్ సమ్మిట్ ఆరంభ వేడుకలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, వివిధ రంగాలకు చెందిన దేశ, విదేశాల ప్రముఖులు హాజరయ్యారు. తెలంగాణ రైజింగ్‌పై ప్రత్యేకంగా రూపొందించిన సాంగ్‌ను వేదికపై ప్రదర్శించారు.

## మాతృభూమి ఔన్నత్యాన్ని చాటేలా
# వందేమాతరం

- వేదకాలం నుంచి మాతను కొలవడం ఆదర్శం
- అదే స్ఫూర్తితో వందేమాతర గీతం రచన
- దేశ స్వాతంత్ర్యానికి వందేమాతరం ప్రేరణ
- ఈ గీతమే జనప్రవాహాన్ని కదిలించింది
- బ్రిటిష్ వారితో పోరాటంలో ముందు నిలిచింది
- కానీ..నెహ్రూ ఈ గీతాన్ని అవమానించాడు
- జిన్నా ఉద్యమానికి తలొగ్గిన నెహ్రూ
- వందేమాత్రం 150 ఏళ్ల ప్రస్తానంపై లోక్‌సభలో మోడీ ప్రసంగం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 8 :** దేశ స్వాతంత్ర్యానికి వదేమాతర గీతం ప్రేరణ అని ప్రధాని మోడీ అన్నారు. కోట్లాది మంది భారతీయులు ఈ గీతానికి ఉత్తేజితులై స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారని అన్నారు. ఇది దేశానికి ప్రేరణ ఇచ్చిన గీతమని, స్వాంతంత్ర్య సముపార్జనకు నాందిగా మారిందని అన్నారు. లోక్‌సభలో వందేమాతర గీతం 150వ వార్షికోత్సవంపై జరిగిన చర్చలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ చర్చ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. బకించంద్ర ఛటోపాధ్యాయ రాసిన వందేమాతర గీతం బెంగాల్‌లో బాగా ప్రాచుర్యం అయినట్లు మహాత్మాగాంధీ దక్షిణాఫ్రికా వార పత్రిక 'ఇండియన్ ఒపినియన్'లో డిఎంబర్ 2, 1905న రాశారు. బెంగాల్ స్వదేశీ ఉద్యమ సమయంలో బకించంద్ర రాసిన పాటను పాడటానికి లక్షలాది మంది ప్రజలు గుమిగూడి భారీ ర్యాలీలు నిర్వహించారు. ఈ పాట ఎంతగా ప్రాచుర్యం పొందింది అంటే.. మిగతా2లో...

## అట్టహాసంగా తెలంగాణ
# రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

- సమ్మిట్‌ను ప్రారంభించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- వికసిత్ భారత్ దిశగా తెలంగాణ రైజింగ్
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆకాంక్ష



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 8:** నెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా ప్రారంభమైంది. సమ్మిట్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు.సోమవారం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ వర్మ మాట్లాడుతూ.. తెలంగాణ 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం దోహదపడుతోందని గవర్నర్ పేర్కొన్నారు. సమ్మిట్‌లో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, దేశ విదేశాల నుంచి వచ్చిన ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులు పాల్గొన్నారు. పెట్టుబడులు, ఉపాధి, ఇన్నోవేషన్ ప్రధాన లక్ష్యంగా 27 అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సదస్సును మిగతా2లో...

## నిర్వహణా లోపమే ఇండిగో సంక్షభానికి కారణం

- భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా చర్యలు
- మరిన్ని ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహించే యత్నం
- రాజ్యసభలో మంత్రి కె.రామ్మోహన్ నాయుడు




## తెలంగాణ రైజింగ్
# అన్‌స్టాపబుల్

- రాష్ట్ర ఎదుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి
- కొత్త రాష్ట్రం అయినా అభివృద్ధిలో దూకుడు
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ మా లక్ష్యం
- దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10శాతం ఉండాలనేది ఆశయం
- గాంధీ, అంబేద్కర్ సిద్దాంతాలే తెలంగాణ అభివృద్ధి మార్గదర్శకాలు
- క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్ల అభివృద్ధి మోడల్ అమలు
- అభివృద్ధి ప్రయాణంలో గ్లోబల్ ఇన్వెస్టర్లు కీలక భాగస్వాములు
- పెట్టుబడులకు తెలంగాణ అన్ని విధాలుగా అనుకూలం
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్' ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి




**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 8:** తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్ అంటూ రాష్ట్ర ఎదుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కొత్త రాష్ట్రమైన తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. 2047కు సరికొత్త లక్ష్యాలు నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నామన్నారు. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలనేదే తమ ఆశయమన్నారు. ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న ' తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల నుంచి ఆలోచనలు, అభిప్రాయాలు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10శాతం ఉండాలనేది తమ ఆశయమన్నారు. లక్ష్యం పెద్దది అయినప్పటికీ కష్టపడి సాధిస్తామనే నమ్మకం మాకుంది. అందరి సహకారంతో మా లక్ష్యాన్ని అందుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో తెలంగాణ భవిష్యత్ మిగతా2లో...


## వందేమాతరంపై ఇప్పుడే ఎందుకు చర్చ?

- ఎందుకంటే..బెంగాల్ ఎన్నికలు మాత్రమే
- అలాగే సమస్యల నుంచి దృష్టి మళ్లించడం కూడా
- నెహ్రూ విజన్‌తోనే నేటి సాంకేతకి ప్రగతి సాగింది
- లోక్‌సభలో వందేమాతరంపై ప్రియాంక ప్రసంగం




## మరోమారు దావోస్‌కు
# చంద్రబాబు

**- జనవరి 19 నుంచి 23వ పర్యటన**








## హైదరాబాద్ దేశ అర్థిక వ్యవస్థకు మూలస్తంభం

- ఐటి, ఇన్నోవేషన్, ఫార్మా, ఏరోస్పేస్ టెక్నాలీజలకు కేంద్రం
- హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీనిపెంచేందుకు కలసికట్టుగా కృషి
- ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరణ
- తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్, 8:** హైదరాబాద్ కేవలం ఓ రాష్ట్రానికి రాజధాని నగరం కాదు.. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మిగతా2లో...

## రేవంత్ రెడ్డి
# బిల్డప్ బాబాయ్

- అబద్దాలే ఆయన శ్వాసగా పాలన
- రేవంత్‌ది ప్రైవేట్ లిమిటెడ్ పాలన
- రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత ఏదీ
- రెండేళ్ల పాలనపై బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు




**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 8 :** రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్ అని, ఆయన ఏం మాట్లాడినా అబద్ధమే అంటూ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రెండేండ్ల పాలనలో దోపిడీ తప్ప పారదర్శకత లేదని, ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ చేసిందేమీ లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రిది ప్రైవేట్ లిమిటెడ్ పాలన అని, తన రెండేండ్ల పాలనలో చేసింది ఒక్కటైనా చెప్పగలడా అని ప్రశ్నించారు. ప్రజాభవన్‌ను జల్సాలకు, విందులు, వినోదాలకు ప్రజాభవన్‌ను కేరాఫ్‌గా మార్చారు అంటూ ఘాటు విమర్శలు చేశారు. పార్టీ నేతలతో మిగతా2లో...



## ఆమ్రపాలికి హైకోర్టులో చుక్కెదురు

**- క్యాట్ ఉత్తర్వులపై హైకోర్టు స్టే**

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 8:** ఏఎస్ అధికారి ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. ఆమ్రపాలిని తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించింది. క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఆమ్రపాలికి సూచించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. ఆమ్రపాలిని ఏపీకి కేటాయిస్తూ గత ఏడాది అక్టోబర్‌లో కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ డీవోపీటీ ఉత్తర్వులు ఇచ్చింది. వాటిని ఆమె క్యాట్‌లో సవాలు చేశారు. దీంతో ఆమ్రపాలిని మిగతా2లో...

# మాతృభూమి ఔన్నత్యాన్ని చాటేలా వందేమాతరం

(మొదటి పేజీ తరువాయి)

ఈ గీతమే మన జాతీయ గీతంగా మారింది. ఈ పాట భావాలు గొప్పవి. ఇది ఇతర దేశాల పాటల కంటే తియ్యగా ఉంటుంది. దేశభక్తిని మేల్కొల్పడం దీని ఏకైక లక్ష్యం. ఇది భారతదేశాన్ని తల్లిగా చూస్తుంది' అని అన్నారు. రుగ్వేదంలోని శ్లోకాన్ని, రామాయణంలో రాముడు పలికిన వాక్యాలను ఈ సందర్భంగా ప్రధాని మోడీ తన ప్రసంగంలో ప్రస్తావించారు. దేశమంటే మన మాతృభూమిగా కొలవడం అనాదిగా వస్తోందని, వందేమాతర గీతానికి ఇవే ప్రేరణలని అన్నారు. లోక్‌సభలో వందేమాతరంపై జరుగుతున్న ప్రత్యేక చర్చ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీపై, భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ గతంలో జాతీయ గీతాన్ని 'తుక్డే తుక్డే' చేసినట్టు ఆరోపించారు. అలాగే, వందేమాతరంతో ముస్లింలను రెచ్చగొట్టే విధంగా ఉందని నెహ్రూ పేర్కొన్నాడని చెప్పారు. సభలో 'షేమ్ షేమ్' నినాదాలు వినిపించినప్పటికీ, మోడీ వ్యాఖ్యానిస్తూ.. గత శతాబ్దంలో కొన్ని శక్తులు జాతీయ గీతానికి సర్వనాశనం చేశాయని పేర్కొన్నారు. ఆ చరిత్రను వచ్చే తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనదేనని ప్రధాని మోడీ అన్నారు. 1937లో మహమ్మద్ అలీ జిన్నా నేతృత్వంలోని ముస్లిం లీగ్ వందేమాతరానికి వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించిందని ప్రధాని మోడీ గుర్తు చేశారు. అయితే, కాంగ్రెస్, నెహ్రూలు ఆ పోరాటాన్ని ఎదిరించ కుండా, వందేమాతరం పై విచారణకు ఆదేశాలు జారీ చేశారని విమర్శించారు. జిన్నా ఆందోళన తరువాత సుభాష్ చంద్ర బోస్‌కు నెహ్రూ రాసిన లేఖలో- వందేమాతరం మొత్తం చదివిన తరువాత అది ముస్లింలను రెచ్చగొట్టేలా ఉందని భావిస్తున్నానని ఆయన వెల్లడించారు. అలాగే, అత్యవసర పరిస్థితి కాలాన్ని గుర్తు చేసుకుంటూ.. వందేమాతరం 50 సంవత్సరాలు పూర్తయ్యే సమయానికి దేశం మొత్తం బ్రిటిష్ వారి పాలనలో ఉండగా.. 100 ఏళ్లు పూర్తి అయ్యే సమయానికి దేశంలో అత్యవసర పరిస్థితి దేశాన్ని కబలించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను జైలులో పెట్టిన ఆ కాలం భారత చరిత్రలో బ్లాక్ డేస్ గుర్తించబడిందని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. అయితే, వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఆ గీతానికి గౌరవం తిరిగి తీసుకురావాల్సిన సమయం ఇదేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. 1875లో బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయ రచించిన ఈ గీతం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరిగా నిలిచిందని ప్రశంసించారు. వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో పార్లమెంట్ ఉభయ సభల్లో 10 గంటల ప్రత్యేక చర్చను ఏర్పాటు చేసింది.

# అట్టహాసంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ... నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ ముందుకెళ్తోందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వెల్లడించారు. వికసిత్ భారత్ దిశగా తెలంగాణ రైజింగ్ కొనసాగుతోందన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని పేర్కొన్నారు. మహిళా రైతులను పలు విధాలుగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. బస్సుల నిర్వహణ కూడా మహిళా సంఘాలకు ఇచ్చామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో స్థిరమైన, పారదర్శకమైన ప్రభుత్వం ఉందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వివరించారు. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైందని నోబెల్ అవార్డు గ్రహీత కైలాశ్ సత్యార్థి తెలిపారు. తెలంగాణ ప్రత్యేక విజన్‌తో ముందుకెళ్తోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో 20 లక్షల మంది రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేసిందని చెప్పారు. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని గుర్తు చేశారు. వికసిత్ భారత్ లక్ష్యం దిశగా తెలంగాణ వేగంగా అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. సంస్కృతి,కళలు,టెక్నాలజీ, పరిశ్రమల హబ్‌గా తెలంగాణ ఉందన్నారు. ఐకమత్యంతోపాటు శాంతియుత పరిస్థితులతోనే అభివృద్ధి సాధ్యమని కైలాశ్ సత్యార్థి వివరించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సోమవారం ప్రారంభమైంది. ఈ సమ్మిట్ మంగళవారంతో ముగియనుంది. ఈ సమ్మిట్‌కు సీఎం రేవంత్ రెడ్డితోపాటు పలువురు కేంద్ర మంత్రులు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తోపాటు వివిధ రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యారు. దాదాపు 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు, అతిథులు ఈ సమ్మిట్‌కు హాజరయ్యారు. దేశ, విదేశీ ప్రముఖులు ఈ సమ్మిట్‌కు హాజరయిన నేపథ్యంలో భారీగా బందోబస్తును ఏర్పాటు చేశారు.

# సిద్ధరామయ్య ఎన్నికపై సవాల్

**● నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 8 :** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది . 2023లో వరుణ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నికను సవాల్ చేస్తూ కె శంకర అనే వ్యక్తి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఆ పిటిషన్‌కు సమాధానం ఇవ్వాలని సిద్ధరామయ్యను ఆదేశిస్తూ కోర్టు ఇవాళ నోటీసులు జారీచేసింది.కాగా 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని నిబంధన ప్రకారం సిద్ధరామయ్య అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డారని, వరుణ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నిక చెల్లదని ప్రకటించాలని పిటిషనర్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఆ అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. దాంతో పిటిషనర్ సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు ఇవాళ సిద్ధరామయ్యకు నోటీసులు జారీచేసింది.ఒకవైపు కర్ణాటకలో సీఎం మార్పుపై ఊహాగానాలు తీవ్ర స్థాయిలో చక్కర్లు కొడుతున్న వేళ సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశమైంది. మరోవైపు నేషనల్ హెరాల్డ్ కేసులో డీకే శివకుమార్‌కు ఆర్థిక నేరాల విభాగం నోటీసులు జారీచేసింది. ఆర్థిక విషయాలు, లావాదేవీలపై శివకుమార్ వివరణ కోరుతూ ఇక్షచి నోటీసులు ఇచ్చింది.

# నిర్వహణా లోపమే ఇండిగో సంక్షభానికి కారణం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 8 :** ఇండిగో నిర్వహణ వైఫల్యమే ప్రస్తుత పరిస్థితులకు దారితీసిందని పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు అన్నారు.'ఇండిగో సంక్షోభం' నేపథ్యంలో రామ్మోహన్ నాయుడు సోమవారం పార్లమెంట్‌లో ఓ ప్రకటన చేశారు. భవిష్యత్తులో ఇతర ఎయిర్‌లైన్స్ నుంచి ఇలాంటివి పునరావృతం కాకుండా మా చర్యలు ఉండనున్నాయి. భారతదేశంలో కొత్త విమానయాన సంస్థ ప్రారంభం కావడానికి ఇదే మంచి తరుణం. పోటీ సంస్థలు ఏర్పాటయ్యేలా చర్చలు జరపనున్నాం అని మంత్రి రాజ్యసభలో మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాగానే ఇండిగో సంక్షోభంపై చర్చ జరపాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే మంత్రి స్పందించి ప్రకటన చేశారు. విమానయాన సిబ్బంది పని గంటలపై పరిమితులకు సంబంధించిన నిబంధనలను ఇండిగో సరిగా అమలుచేయకపోవడమే సర్వీసుల రద్దుకు దారితీసిందని వెల్లడించారు. ఏవియేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సాఫ్ట్‌వేర్ ఈ అంతరాయాలకు కారణం కాదని తెలిపారు. సిబ్బందికి సంబంధించిన రోస్టరింగ్ విధానాన్ని సరిగా అమలుచేయలేదు.ఈ వైఫల్యానికి ఏఎంఎస్‌ఎస్ సిస్టమ్ కారణం కాదు. డిసెంబర్ ఒకటిన రోస్టరింగ్ నిబంధనలకు సంబంధించి ఇండిగోతో సమావేశం నిర్వహించాం. ఆ సంస్థ ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలపై మేం స్పష్టత ఇచ్చాం. అప్పుడు వారు ఎలాంటి సమస్యలను ప్రస్తావించలేదు. ఇక సమస్యను పరిష్కరించేందుకు ఎయిర్‌లైన్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం కొన్ని రోజులుగా ప్రయాణికులు ఎదుర్కొంటున్న తీవ్ర అంతరాయానికి చింతిస్తున్నాను. ఈ సమస్యను మేం తేలిగ్గా తీసుకోలేదు. ఇప్పటికే దర్యాప్తునకు ఆదేశించాం. ఇదిలాఉంటే.. ఇండిగో వ్యవహారంపై కేంద్రం ఇప్పటికే ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. కొద్దిరోజులుగా సేవల్లో అంతరాయానికి గల కారణాలను విచారించనుంది. బాధ్యులను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. మొత్తం నలుగురు సభ్యులతో కూడిన కమిటీని పౌర విమానయాన శాఖ ఏర్పాటుచేసింది. ఈ కమిటీలో డీజీసీఏ జాయింట్ డైరెక్టర్ సంజయ్ కె.బ్రహ్మనే, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అమిత్ గుప్తా, సీనియర్ ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ కెప్టెన్ కపిల్ మాన్‌గ్లిక్, ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ లోకేష్ రాంపాల్ ఉన్నారు. వీరు భవిష్యత్తులో ఎలాంటి అంతరాయాలు చోటుచేసుకోకుండా కొన్ని సిఫార్సులు కూడా చేయనున్నారు.

# తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్

(మొదటి పేజీ తరువాయి)

విజన్‌ను స్పష్టంగా వివరించారు. దేశ భవిష్యత్ కోసం రాజ్యాంగ సభ ఏర్పాటు చేసి భారత రాజ్యాంగ నిర్మాతల దృష్టిని గౌరవించడం చారిత్రక నిర్ణయమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సిద్ధాంతాలే తెలంగాణ అభివృద్ధి మార్గదర్శకాలని ఆయన అన్నారు. విడిపోయిన తర్వాత ప్రజా పోరాటంతో సాధించిన ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ 2014లో సోనియా గాంధీ, డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో భారత పటంలో చోటు చేసుకుందని గుర్తు చేశారు. గత దశాబ్దంలో రాష్ట్రం అత్యధిక అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగిందన్నారు. రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికల కోసం నిపుణుల కమిటీ ఏర్పాటుతో 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్'ను సిద్ధం చేసినట్లు సీఎం వెల్లడించారు. ఈ డాక్యుమెంట్ ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించేలా రూపొందించబడిందని, నీతి ఆయోగ్, నిపుణుల సూచనలు ప్రధాన పాత్ర పోషించాయని చెప్పారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఎదగడం ముఖ్య లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశ జనాభాలో 2.9 శాతమే ఉన్నా.. దేశ జిడిపిలో 5 శాతం వాటా సాధించిన తెలంగాణ 2047 నాటికి దాన్ని 10 శాతానికి పెంచాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. రాష్ట్ర అభివృద్ధి కోసం మొదటిసారి క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్ల అభివృద్ధి మోడల్‌ను అమలు చేస్తున్నామన్నారు. చైనా గ్వాంగ్‌డాంగ్ మోడల్‌ను ఆదర్శంగా తీసుకొని.. జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ వంటి దేశాల పోటీ స్థాయికి తెలంగాణను తీసుకెళ్లే ప్రణాళిక ఉందని ఆయన తెలిపారు. తెలంగాణ అభివృద్ధి ప్రయాణంలో గ్లోబల్ ఇన్వెస్టర్లు కీలక భాగస్వాములని.. వారికి ఈ సందర్భంగా ఆహ్వానం పలుకుతున్నట్లు సీఎం అన్నారు. కష్టం అయితే వెంటనే చేయండి.. అసాధ్యమైతే డెడ్‌లైన్ పెంచుతాం అని సందేశం ఇచ్చారు. ఏ రాష్ట్రం చేయని విధంగా రాష్ట్రాన్ని 3 జోన్లుగా విభజించాం. వాటిని సేవ, తయారీ, వ్యవసాయ రంగాలకు కేటాయించాం. క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా పిలుచుకుంటున్నాం. ఈ విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో సహకరించిన వారందరికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధికి పారిశ్రామిక వేత్తలు, ఆర్థికవేత్తల సూచనలను ఆహ్వానిస్తున్నామన్నారు. దేశ స్వాతంత్యం అనంతరం మన నాయకులు కొత్త రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా భవిష్యత్తుకు రోడ్ మ్యాప్ వేశారని వివరించారు. అలాగే తాము సైతం తెలంగాణ భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ రూపొందించాలనుకున్నామన్నారు.2047 నాటికి భారత దేశ జీడీపీలో 10 శాతం వాటాను తెలంగాణ నుంచి అందించాలన్నది తమ లక్ష్యమని ధీమా వ్యక్తం చేశారు. సేవారంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం.. ఇలా తెలంగాణను మూడు భాగాలుగా విభజించి.. ప్రాంతాల వారీగా అభివృద్ధి లక్ష్యాలను నిర్ధేశిరచు కున్నామని వివరించారు. ఇలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్న రాష్ట్రాల్లో తెలంగాణ దేశంలోనే మొట్టమొదటిదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అందుకోసం కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ, పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ, రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ మోడల్స్ నిర్దేశించామని చెప్పారు. ఈ సందర్భంగా చైనాలోని గ్వాంగ్-డాంగ్ ప్రావిన్స్ సాధించిన అభివృద్ధి గురించి సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. చైనాలోనే ఈ ప్రావిన్స్ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అని తెలిపారు. 20 ఏళ్లలో వారు ప్రపంచంలోనే అత్యధిక పెట్టుబడులతోపాటు వృద్ధి రేటు సాధించారని వివరించారు. తెలంగాణలో సైతం తాము అదే నమూనాను అనుసరించాలని భావిస్తున్నామని చెప్పారు. చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాల నుంచి తామేంతో ప్రేరణ పొందామన్నారు. ప్రస్తుతం ఆయా దేశాలతో తాము పోటీ పడాలనుకుంటున్నామని తెలిపారు. ఈ విజన్ కష్టంగా అనిపించవచ్చు.. కానీ ఆ విజన్‌ను సాధించగలమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విషయంలో తమ టీమ్‌కు తాను చెప్పేదొక్కటేనన్నారు. కష్టంగా ఉంటే..వెంటనే చేపడుదాం. అసాధ్యం అని అనుకుంటే.. వారికి కొంత గడువు ఇస్తానని పేర్కొన్నారు. ఇవాళ తాను నిన్నటి కంటే ఎక్కువ విశ్వాసంతో, నమ్మకంతో ఉన్నానన్నారు. నిన్నటిది ఒక కల, ఒక ప్రణాళిక? ఇవాళ మీరందరూ తమతో చేరారని.. ఈ ప్రయాణంలో భాగస్వాములుగా ఉండాలని ఆశిస్తున్నామన్నారు. మీ అందరి మద్దతుతో తెలంగాణ రైజింగ్ లక్ష్యాలన్నింటినీ సాధించగలమని బలంగా విశ్వసిస్తున్నానన్నారు. ఈ తెలంగాణ రైజింగ్ నిరంతర పక్రియ..అంటూ సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిస్తూ.. తన ప్రసంగాన్ని ముగించారు.

# వందేమాతరంపై ఇప్పుడే ఎందుకు చర్చ?

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 8:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు అవుతున్నదని, ఇప్పుడు వందేమాతరంపై చర్చ దేనికని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు, వాయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ ప్రశ్నించారు. వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కేంద్రం ఇవాళ లోక్‌సభలో ఈ గేయంపై చర్చ చేపట్టింది. ఈ చర్చలో పాల్గొన్న ప్రియాంకాగాంధీ ప్రభుత్వాన్ని పైవిధంగా ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు వందేమాతరంపై చర్చ చేపట్టడానికి రెండే రెండు కారణాలు ఉన్నాయని ప్రియాంకాగాంధీ చెప్పారు. అందులో మొదటిది వచ్చే ఏడాది జరగనున్న బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు కాగా, రెండోది దేశ ప్రజల దృష్టిని భవిష్యత్తు వైపు మళ్లకుండా గతంపైనే నిలిపి ఉంచడం కోసమని ఆమె వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ మంచి ప్రసంగం చేశారు కానీ, నిజాలు చెప్పడంలో ఆయన బలహీనంగా కనిపించారని అన్నారు.అంతేగాక 'మీరు ఎన్నికల కోసం పనిచేస్తుంటే మేం దేశ ప్రజల కోసం పనిచేస్తున్నాం' అని బీజేపీని ఉద్దేశించి ప్రియాంకాగాంధీ అన్నారు. మేం ఎన్ని ఎన్నికలు ఓడిపోయామనేది విషయం కాదని, మేం ప్రజల కోసం మీతో, మీ సిద్ధాంతాలతో పోరాడుతూనే ఉంటామని చెప్పారు. దేశం కోసం మా పోరాటం కొనసాగుతుందని, మా పోరాటాన్ని మీరు అడ్డుకోలేరని వ్యాఖ్యానించారు.

# మరోమారు దావోస్‌కు చంద్రబాబు

**● జనవరి 19 నుంచి 23వ పర్యటన**

**తొలి అక్షరం/అమరావతి,డిసెంబర్ 8:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. వచ్చే ఏడాది జనవరి 19వ తేదీ నుంచి 23వ తేదీ వరకు దావోస్‌లో ముఖ్యమంత్రి పర్యటించనున్నారు. దావోస్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు సీఎం చంద్రబాబు హాజరు కానున్నారు. చంద్రబాబు బృందంలో మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్ ఉన్నారు. ఈ మేరకు సీఎం దావోస్ పర్యటన షెడ్యూల్‌ను అధికార వర్గాలు ఖరారు చేశారు. సోమవారం దావోస్ పర్యటనకు సంబంధించిన ప్రకటన విడుదల చేశారు. అయితే దావోస్ పర్యటనలో పలువురు పారిశ్రామికవేత్తలను కూడా సీఎం కలిసే అవకాశాలు ఉన్నాయి. ఏపీకి కావాల్సిన పెట్టుబడులపై పారిశ్రామిక వేత్తలతో చంద్రబాబు చర్చించే ఛాన్స్ ఉంది. ఏపీ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇందులో భాగంగానే ఇప్పటికే అమెరికాలోని డల్లాస్‌లో లోకేశ్ పర్యటిస్తున్న విషయం తెలిసిందే.

# రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్

(మొదటి పేజీ తరువాయి)

కలిసి రేవంత్ రెండేండ్ల పాలనపై తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. 'రేవంత్ పాలనలో రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత లేదు. ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ రెండేండ్లలో చేసిందేమీ లేదు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీశారు. రెండేండ్ల పాలనలో రాష్ట్ర ఆదాయం ఎందుకు తగ్గింది?. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు చేశాం. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో తెలంగాణను నంబర్ వన్‌గా నిలబెట్టాం. ఎన్నో కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామని అన్నారు. ప్రతీరోజు ప్రజల్ని కలుస్తానని రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో చెప్పారు. రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఒక్క రోజు మాత్రమే ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నాడు. నాలుగైదు రోజులు మంత్రులు వచ్చారు.. ఆ తర్వాత వాళ్లు కూడా పత్తా లేరు. ఐటీఐకి, ఐఐటీ, ఐఐఐటీకి తేడా కూడా తెలియని మూర్ఖుడు ఈరోజు ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా ఉన్నాడు. కల్యాణలక్ష్మి చెక్కులు తీసుకునేందుకు మహిళలు వారి పిల్లలతో వస్తున్నారు. పెళ్లికి సహాయం చేస్తున్నావా లేక పిల్లల 21వ రోజుకు సహాయం చేస్తున్నావా?. కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకానికి ఇవ్వాల్సిన రూ.980 కోట్ల నిధులు పెండింగ్‌లో పెట్టింది. అవినీతి ఎలా చేయాలో కాంగ్రెస్ పాలన చూసి నేర్చుకోవాలి. కరప్షన్ నేర్పడానికి కాలేజీ పెడితే.. తెలంగాణ కాంగ్రెస్ కరప్షన్ పాలనను ఒక సిలబస్ మోడల్‌గా పెట్టొచ్చు.బిల్లు రావాలి అంటే 30 శాతం ఇవ్వాలి. భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్, ఉత్తమ్, ఆర్ఆర్ ట్యాక్స్ తీసుకువచ్చారు. వ్యవస్థీకృత అవినీతికి కాంగ్రెస్ అధిష్టానం బాధ్యత వహించాలి. రెండేండ్లలో నువ్వు జర్నలిస్టులకు చేసింది ఏందన్నారు. . ఒక్క అక్రిడేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. జర్నలిస్టుల సంక్షేమాలకు ఒక్క రూపాయి అయినా ఇచ్చావా' అని హరీశ్ రావు దుయ్యబట్టారు.

# ఆమ్రపాలికి హైకోర్టులో చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

తిరిగి తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఆదేశాలిచ్చింది. ఈ క్రమంలో క్యాట్ ఉత్తర్వులను డీవోపీటీ మళ్లీ హైకోర్టులో అప్పీలు చేసింది. ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని డీవోపీటీ వాదించింది. హరికిరణ్ రిజర్వ్ కేటగిరీ కాబట్టి ఆయనతో ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని వివరించింది. ఈ క్రమంలో క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# హైదరాబాద్ దేశ అర్థిక వ్యవస్థకు మూలస్తంభం

(మొదటి పేజీ తరువాయి)

ఐటీ హబ్‌గా, ఇన్నొవేషన్ కారిడార్‌గా, ఫార్మాసూటికల్ క్యాపిటల్‌గా, ఏరోస్పేస్ టెక్నాలజీ సెంటర్‌గా వర్ధిల్లుతోంది. ఈ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని మరింత పెంచేందుకు అందరమూ కలిసి కట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. 2047 నాటికి మన దేశం వికసిత భారత్‌గా వెలుగొందాలని తరచూ ప్రధాని మోదీ పిలుపునిస్తూ ఉంటారు. అయితే రాష్ట్రాల సహకారంతోనే ఈ కల సాకారమవుతుందని ఆయన అన్నారు. హైదరాబాద్ వేదికగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా మొదలైంది. ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అనేక విషయాలపై మాట్లాడారు. హైదరాబాద్ నగరం అంటేనే సాంకేతికతో సంప్రదాయం, శాస్త్ర పరిజ్ఞానంతో ఆధ్యాత్మికత, వారసత్వ సంపదతో సృజనాత్మకత కలగలిసి ఉంటాయని అన్నారు. తెలంగాణ ఏర్పడిన 2014లోనే మార్పు, పారదర్శకత నినాదంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. ఆయన అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరించింది. పేదరిక నిర్మూలన, డిజిటల్ సాధికారత, వడివడిగా మౌలికవసతుల కల్పన, రైతుల సంక్షేమం, స్టార్టప్స్ కు ప్రోత్సాహం ఇలా అన్ని రంగాల్లో ముమ్ముందుకు సాగిపోతోందన్నారు. పరిశ్రమలను, స్టార్టప్స్ ను, టాలెంట్ ను, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే విషయంలో రాష్ట్రాలు పోటీ పడాలి. రాష్ట్రాల మధ్య సుహృద్భావ పోటీతోనే ప్రమాణాలు పెరగడంతో పాటు సంస్కరణలకు వీలు కలుగుతుందని.. తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు. 2014 నుంచి 25 వరకు 748.78 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి. అంతకుముందు దశాబ్దంతో పోలిస్తే ఏకంగా 143 శాతం వృద్ధి నమోదు కావడం విశేషం. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, అవినీతి రహిత పాలన పెరిగింది. దీంతో పెట్టబడిదారుల్లో నమ్మకం పెరిగింది. భారత్‌ను పెట్టుబడులకు సురక్షితమైన దేశంగా అంతర్జాతీయ పెట్టుబడిదారులు భావిస్తున్నారు. 'ఆత్మ నిర్భర్ భారత్', 'మేకిన్ ఇండియా' ద్వారా భారత్ మొబైల్ ఫోన్ల తయారీ రంగంలో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశంగా అవతరించింది. 2014లో రెండు యూనిట్లు ఉండగా.. ఇప్పుడు ఆ సంఖ్య ఏకంగా 300 యూనిట్లకు పెరిగింది. రక్షణ రంగం ఎగుమతులు 2013-14లో రూ.686 కోట్లు ఉండగా, ఇప్పుడు 34 రెట్లు పెరిగి ఏకంగా రూ.23,622 కోట్లకు ఎగబాకాయి. ఆపరేషనల్ ఎయిర్ పోర్టులు 2014లో 74 ఉండగా, ఇప్పుడు అది రెట్టింపై 160కి పెరిగాయి. రైల్వే క్యాపిటల్ పెట్టుబడులు, మెట్రో నెట్ వర్క్ భారీగా పెరిగాయి. గత పదేళ్లలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉంది. 2014 నుంచి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి పన్నుల, గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిక పథకాలు, కేంద్ర ప్రభుత్వ పథకాల రూపంలో రూ.10 లక్షల కోట్లకు పైగా నిధులను అందించింది. తెలంగాణలో జాతీయ రహదారుల అభివృద్ధికి రూ.1.5 లక్షల కోట్లు కేటాయించి, కారిడార్లు, రహదారుల విస్తరణ, నూతన జాతీయ రహదారులు, ఎకనామిక్ కారిడార్లను కేంద్ర ప్రభుత్వం నిర్మించిందన్నారు.

# ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు: తొర్రూర్ డీఎస్పీ కృష్ణ కిషోర్




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 8:** పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోటీలో ఉన్న అభ్యర్థులు నిబంధనలు పాటించాలని , లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిషోర్ పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవన్ లో సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, పోటీలో ఉన్న సర్పంచ్ అభ్యర్థులతో సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడు.ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జర గాలని, ప్రతీ ఒక్కరు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. గ్రామాల్లో గొడవలు, గుంపులు, తగాదాలు, ఉద్రిక్తతలకు దారితీస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.సోషల్ మీడియాలో పుకార్లు, నిర్ధారణలేని వార్తలు ప్రచారం చేయవద్దన్నారు.ప్రతీ ఒక్కరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.అన్ని పార్టీల నాయకులు పోలీసుశాఖకు సహకరించాలని కోరారు.మత విద్వేషాలు రెచ్చగొడితే చర్యలు తీసుకుంటామన్నారు.ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జి శ్రీనివాస్,సీఐ గణేష్ ఎస్సై ఉపేందర్, సర్పంచు అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటను దత్తత తీసుకుంటా...

## గరిక సత్యనారాయణ సర్పంచ్ అభ్యర్థి రామన్నపేట





**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 8:** రామన్నపేట మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా పట్టణ కేంద్రంలోని 4,5,6,7 వార్డుల్లో విస్తృత ప్రచారం మరియు రోడ్ షో నిర్వహించిన సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గరికె సత్యనారాయణ. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దిన్, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టె సంతోష్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జింకల ప్రభాకర్, వనం చంద్రశేఖర్, సాల్వేరు అశోక్, మహమ్మద్ నాసర్, బొడ్డు సాలయ్య, మొహమ్మద్ అక్రం, గోదాసు శ్రీమన్నారాయణ, కొమ్ము నాగరాజు, ఆముద లక్ష్మణ్, గొలుసుల ప్రసాద్, కోట సుధాకర్, సింగరాజు యశ్వంత్, బుర్రి రవీందర్, మొహమ్మద్ అజార్, రాపోలు ఉపేందర్, కొమ్ము రామస్వామి, శేఖర్, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి బాలగోని మల్లయ్య వీరమల్ల వెంకటయ్య ఊట్కూరి భగవంతు గంగాపురం యాదయ్య సిహెచ్ మల్లేష్ వుట్కూరి కృష్ణ ఎన్నికల రమేష్ ఐలాపురం నరసింహ ఊటుకూరు శంకర్ పల్లె మల్లేష్ గంగాపురం నవీన్ ఊట్కూరి శివ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

## మమ్మద్ జమీరుద్దీన్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రామన్నపేట



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 8:** రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్వర్యంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు నకిరేకంటి సుదర్శన్ దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి గరికె సత్యనారాయణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దిన్, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టె సంతోష్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జింకల ప్రభాకర్, వనం చంద్రశేఖర్, సాల్వేరు అశోక్, మహమ్మద్ నాసర్, బొడ్డు సాలయ్య, మొహమ్మద్ అక్రం, గోదాసు శ్రీమన్నారాయణ, కొమ్ము నాగరాజు, ఆముద లక్ష్మణ్, గొలుసుల ప్రసాద్, కోట సుధాకర్, సింగరాజు యశ్వంత్, బుర్రి రవీందర్, మొహమ్మద్ అజార్, రాపోలు ఉపేందర్, కొమ్ము రామస్వామి, శేఖర్, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి బాలగోని మల్లయ్య వీరమల్ల వెంకటయ్య ఊట్కూరి భగవంతు గంగాపురం యాదయ్య సిహెచ్ మల్లేష్ వుట్కూరి కృష్ణ ఎన్నికల రమేష్ ఐలాపురం నరసింహ ఊటుకూరు శంకర్ పల్లె మల్లేష్ గంగాపురం నవీన్ ఊట్కూరి శివ తదితరులు పాల్గొన్నారు



# సర్పంచ్ ఎన్నికలు జోరుగా సాగుతున్న వేళ

**అధికార పార్టీ అభ్యర్థులు గెలుస్తామో లేదో అని సందిగ్ధంలో ఉన్న తరుణంలో**

**యూరియా దొరకక హరిగోశలు పడుతు రైతన్నల అవస్థలు**

**ఎన్నికలు అయినా కూడా రైతులకు దొరకని యూరియా**

**మండల వ్యవసాయ అధికారి ఏం చేస్తున్నట్టు అంటూ మండిపడుతున్న రైతు**



**తొలి అక్షరం/మరిపెడ డిసెంబర్ 8:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని వ్యవసాయ అధికార ఆఫీసు నందు బారులు తీరిన రైతులు ఒకపక్క అధికార కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు మొత్తం మా వాళ్లే గెలుస్తున్నారు అన్ని పథకాలు అమలు చేశామంటూ బీరాలు పలుకుతున్న సమయంలో రైతులు మాత్రం హరిగోశలు పడుతున్న తీరుని మనం చూస్తున్నాం గతంలో కేంద్రం యూరియా ఇవ్వలేదు అంటూ అధికార పార్టీ ప్రజలను మభ్యపెట్టిన విధానాన్ని ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారు శీతాకాలం పొలం మొత్తం రైతులు కోసి మళ్లీ ఎండాకాలం కోసం ఎదురుచూస్తున్న తరుణంలో కూడా మొక్కజొన్న మిర్చి తోటకి యూరియా అందని పరిస్థితి దీనికి ఏం సమాధానం చెబుతుంది అధికార పార్టీ అని ప్రశ్నిస్తున్న రైతులు ఇంకా మోసపూరిత హామీలతో గ్రామాల్లో సర్పంచ్ పదవుల్లో అధికార పీఠం ఎక్కాలి అనుకుంటున్న నాయకులారా ఒకసారి మా పరిస్థితి చూడండి కనీసం పొలంలో ఎకరానికి ఒక్క బస్తా కూడా దొరకని పరిస్థితి అంటూ మండల కేంద్రంలో వాపోతున్న రైతులు ఉదయం 10 గంటల నుంచి ఇప్పటివరకు అన్నం కూడా తినకుండా వివిధ గ్రామాల నుంచి వచ్చి ఇక్కడ యూరియా కోసం పడిగాపులు కాస్తున్నాం అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితి రానున్న రోజుల్లో ప్రభుత్వానికి బుద్ధి చెప్తాం అంటూ రాబోతున్న రైతులు దీనికి జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఉన్నతాధికారులు వెంటనే స్పందించి యూరియా కొరతను తీర్చాలని రైతులు డిమాండ్ చేస్తున్న పరిస్థితి

# కన్నతల్లి లాంటి రామన్నపేటను కంటికి రెప్పలా కాపాడుతా...

## మిరియాల మల్లేశం సర్పంచ్ అభ్యర్థి రామన్నపేట





**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 8:** రామన్నపేట సర్పంచ్ అభ్యర్థి మిర్యాల మల్లేశంఎస్సీ కాలనీలో ప్రచారం నిర్వహించినరురామన్నపేట సర్పంచ్ అభ్యర్థి మిర్యాల మల్లేశం మాట్లాడుతూతనను గెలిపిస్తే రామన్నపేటలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేయించి ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకం నిజమైన ప్రతి పేదవాడికి అందే విధంగా చూస్తారామన్నపేటకు పూర్వ వైభవం ఏర్పాటు చేయిస్తారామన్నపేట ప్రభుత్వ హాస్పిటల్ లో డాక్టర్లు పూర్తిస్థాయిలో ఉండే విధంగా ఏర్పాటు చేస్తా కన్నతల్లి లాంటి రామన్నపేటకు ఎల్లవేళలా తాను రుణపడి ఉంటానని ఒక్క అవకాశం తనకు కల్పించాలని గ్రామంలో సోలార్ విద్యుత్ సౌకర్యం మంచినీటి సౌకర్యము కల్పిస్తానని తెలిపినారుఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కందుల హనుమంతు టిఆర్ఎస్ నాయకులు బందెల రాములు మాజీ ఎంపీటీసీలువేమవరం సుధీర్ బాబు గౌరిగి నరసింహ మిత్రపక్షాలు నాయకులు గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఆదరించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా...

- **మీ ఊరి బిడ్డగా మీ ముందుకు వస్తున్న అంబటి ఉపేంద్ర**

## రవీందర్ రెడ్డి సర్పంచ్ అభ్యర్థి సిరిపురం






**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 8:** సిరిపురం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించినారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ మీ ఊరి బిడ్డగా మీ ముందుకు వస్తున్న తన బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని గ్రామంలో వీధిలైట్ల సమస్య లేకుండా చూస్తానని గ్రామంలో ప్రతి కాలనీకి సీసీ రోడ్డు మార్గం ఏర్పాటు చేయిస్తానని సిరిపురం నుంచి వెలిమినేడు వరకు ప్రభుత్వ సహకారంతో బీటీ రోడ్డు ఏర్పాటు చేయిస్తానని గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేస్తానని ప్రతి కాలనీలో సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తానని ఎస్సీ సోదరులకు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయిస్తానని డిగ్రీ పూర్తి చేసిన మహిళా సోదరీమణులకు ఏఐ కంప్యూటర్ శిక్షణ ఇప్పిస్తాగ్రామంలో సొంత ఖర్చులతో ఉచిత హెల్త్ క్యాంపులు ప్రతి నెల నిర్వహించి హెల్త్ ఈజ్ వెల్త్ అనే ప్రోగ్రాం నిర్వహిస్తానని గ్రామంలో ఉన్న పాఠశాలను దత్తత తీసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు గ్రామ ప్రజలకు వైద్యం అందిస్తానని తెలిపినారు ఈ కార్యక్రమంలోఅభ్యర్థి అంబటి ఉపేంద్ర-రవీందర్ రెడ్డి,బండ శ్రీనివాస్ రెడ్డి, ఏళ్ల సంజీవరెడ్డి, పున్న వెంకటేష్, కునూరు ముత్తయ్య, రాపోలు స్వామి, జెల్ల లక్ష్మినారాయణ, గాదె శంకరయ్య, రామచంద్రం, కట్ట భానుశ్రీ-సతీష్ రెడ్డి, ముదుదుడ్ల రమేష్, గండికోట కుమార్, కంకల లింగస్వామి, కునూరు రమేష్, లింగస్వామి, మహేష్, రాజు, మధు, వంశీ తదితరులు పాల్గొన్నారు

# ధర్మావత్ తండాలో ఒకే నామినేషన్.. సర్పంచ్ ఏకగ్రీవం

- **సర్పంచ్ దరావత్ తేజ్యా**



**తొలి అక్షరం/మరిపెడ డిసెంబర్ 8:** మహబూబాబాద్ జిల్లామరిపెడ మండలంలోని ధరావత్ తండా గ్రామ పంచాయతీకి ఒకే నామినేషన్ రావడంతో సర్పంచ్ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ధరావత్ తండాకు చెందిన కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి దరావత్ తేజ్యా ఒక్కడే నామినేషన్ దాఖాలు చేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ధారావత్ తండ సర్పంచ్ దరావత్ తేజ్యా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మరిపెడ మండలంలో కాంగ్రెస్ ముందుకు దూసుకెళ్తుందని అని అన్నారు.డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్, వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి ఆశీస్సులతో సర్పంచ్ పదవికి ఎన్నికైనట్లు, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఉపసంహరణ తర్వాత వార్డు స్థానాలు కుడా ఏకగ్రీవం అవుతాయని సర్పంచ్ ధారావత్ తేజ్యా తెలిపారు.

# మరిపెడలో విస్తృతంగా కాటన్ సెర్చ్ ప్రోగ్రామ్స్

## నూతన ఎస్సై వీరభద్ర రావు ఆధ్వర్యంలో



**తొలి అక్షరం/మరిపెడ డిసెంబర్ 8:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం జరుపల తండాలో గుడుంబా సారాయి స్థావురాలపై దాడి చేసిన మరిపెడ మండల పోలీస్ సిబ్బంది అక్రమంగా సారాయి తరలించి గుడుంబా తయారు చేస్తున్నటువంటి వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది వారు జరుపూల రవి జరుపుల బాబు బానోత్ ఏరియా జరుపూల సక్రి జరుపుల ప్రశాంత్ జరుకుల నాగమ్మ గా పోలీసులు నిర్ధారణ చేశారు ఇంకా ఎవరైనా సారాయి స్థావరాలు ఏర్పాటు చేసి సారాయిని అక్రమంగా అమ్మాలని చూస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై వీరభద్ర రావు పేర్కొన్నారు

# ఉంగరం గుర్తుకు ఓటేయాలని ఇడం రాధా శ్రీనివాస్ విస్తృత ప్రచారం






**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 8:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి మద్దతుతో టిఆర్ఎస్ అభ్యర్థి ఇడెం రాధా శ్రీనివాస్ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి తో కలిసి 9,10,11,12 వార్డులలో విస్తృత ప్రచారం చేశారు. ఉంగరంగుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు.



# ప్రచారంలో దూసుకువెళ్తున్న వార్డు సభ్యుడు దేవుని అభిషేక్

**గెలుపు ఖాయం అంటున్న అభిమానులు**

**గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు .. వార్డు అభివృద్ధికి మార్పు**



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 08:** నందిగామ మండలం ఈదులపల్లి గ్రామ వాడు సభ్యుడిగా ప్రచారం నిర్వహిస్తుండగా ప్రతి గడప ఘన స్వాగతం పలుకుతున్నారు. నీలాంటి వ్యక్తిని గెలిపించుకునే బాధ్యత మాది గ్రామములోని సమస్యలను తీర్చే బాధ్యత మీది మాట నిలబెట్టుకో గెలుపు నీదే అంటూ ప్రజలు తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు. అభ్యర్థి దేవుని అభిషేక్ సానుకూలంగా స్పందిస్తూ మీ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం నా బాధ్యత సేవ చేసేందుకు కట్టుబడి ఉన్నానని తేల్చి చెప్పారు. మీ అమూల్యమైన ఓటు గ్యాస్ పొయ్యి గుర్తుకు వేసి మద్దతు ప్రకటించండి.

# వృషబాచలేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి నిధులు కేటాయించాలి

**తొలి అక్షరం/వేంపల్లె డిసెంబర్ 08:-** వేంపల్లె వృషబాచలేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి చేసేందుకు టిటిడి బోర్డు ద్వారా నిధులు కేటాయించాలని వృషబాచలేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ పివి రమణ కోరారు. సోమవారం గండి క్షేత్రంకు విచ్చేసిన టిటిడి పాలక మండలి సభ్యుడు భాను ప్రకాష్ కు వృషబాచలేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ పివి రమణ ఆధ్వర్యంలో పాలక మండలి సభ్యులు కలిసి వినతి పత్రం అందజేశారు. నిధులు లేక పోవడంతో దేవస్థానం అభివృద్ధి చేసేందుకు కష్టంగా ఉన్నట్లు తెలిపారు. టిటిడి ద్వారా నిధులు మంజూరు చేయిస్తే ఎద్దుల కొండపైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంకు చెందిన పెండింగ్ పనులు చేస్తామని కోరారు. దీంతో టిటిడి పాలక మండలి సభ్యుడు భాను ప్రకాష్ ఈ విషయాన్ని టిటిడి బోర్డు దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# టెయిలింగ్ పాండ్ వద్ద నిరసన కార్యక్రమం

**తొలి అక్షరం/వేముల డిసెంబర్ 08:-** యురేనియం ప్రాజెక్టు సంబందించిన టెయిలింగ్ పాండ్ వల్ల కొన్ని సంవత్సరాలుగా తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్న కేకే కొట్టాల గ్రామస్తుల సమస్యలపై పరిష్కారం చూపకుండా టెయిలింగ్ పాండ్ ఎత్తు పెంచేందుకు యురేనియం అధికారులు ప్రయత్నం చేస్తుండటంతో సోమవారం పులివెందుల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బీటెక్ రవి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి నాయకత్వంలో టైలింగ్ పాండ్ వద్ద పేర్ల శేషా రెడ్డి ,మబ్బుచింతలపల్లి శ్రీనాథ్ రెడ్డి ,మాజీ మార్కెట్ యార్డ్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కేకే కొట్టాల మబ్బుచింతలపల్లి. గ్రామస్తుల కలిసి టెయిలింగ్ పాండ్ వద్ద నిరసన చేయడం జరిగిందికేకే కొట్టాల ,మబ్బుచింతలపల్లి గ్రామస్తుల సమస్యలు పరిష్కరించిన తరువాత టెయిలింగ్ పాండ్ ఎత్తు పనులు ప్రారంభించాలని నిరసన చేయడం జరిగింది. ఈ సమస్య పరిష్కారం కాకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని వారు హెచ్చరించారు

# రోడ్డు ప్రమాదంలో సీనియర్ అసిస్టెంట్ కుమారి మృతి

**తొలి అక్షరం/తొండూరు డిసెంబర్ 08:-** తొండూరు మండలపరిధి లోని మడూరు గ్రామ సమీపంలో లారీ, ద్విచక్ర వాహనం ఢీ కొనడంతో తొండూరు తహసీల్దార్ కార్యాలయం లో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ జి కుమారి అక్కడికి అక్కడే మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఎస్సై హుటా హుటిన ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.మృతి చెందడం పట్ల కార్యాలయ సిబ్బంది కన్నీటి పర్యంత మయ్యారు.

# చెన్నూరు వైన్ షాప్ దగ్గర మద్యం మత్తులో ఇద్దరు వ్యక్తులపై కత్తితో దాడి

**తొలి అక్షరం/చెన్నూరు, డిసెంబర్ 08:-** మండల కేంద్రమైన చెన్నూరు స్టేట్ బ్యాంకు దగ్గర ఉన్న వైన్ షాప్ లో సోమ వారం రాత్రి మద్యం మత్తులో ఓ వ్యక్తి ఇద్దరు వ్యక్తులపై కత్తితో దాడి చేయడంతో విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కత్తితో దాడి చేసిన పెయ్యల ప్రణయ్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని గాయపడ్డ అరుంధతి నగర్ కు చెందిన తుమ్మలూరు చిన్నయ్య వయసు (55) సంవత్సరాలు గోవిందుగాళ్ల వెంకటసుబ్బయ్య వయసు( 42) సంవత్సరాలు అనే వ్యక్తులను చికిత్స నిమిత్తం కడప రిమ్స్ కు తరలించారు. కాగా దాడి చేసిన ప్రణయ్ అనే వ్యక్తి అంతకుముందు కూడా ఒక మర్డర్ కేస్ లో ముద్దాయిగా ఉన్నారని ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని కత్తితో పోడవగల కారణాలపై దర్యాప్తు చేయడం జరుగుతున్నదని పోలీసులు తెలిపారు.

# పెద్దవంగర మండలంలో కాంగ్రెస్ ప్రచార ఊపు మొదలయింది








**పెద్దవంగర డిసెంబర్ 8(తొలి అక్షరం):** మండలంలోని పడమాటితండా-గుంట్లకుంటా-కాన్వాయ్ గూడెం-కొరిపెల్లి గ్రామాల్లో ఝాన్సి రాజేందర్ రెడ్డి పర్యటన.సర్పంచ్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం వేగం పెంచింది. ఈ క్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి శనివారం మండలంలోని నాలుగు గ్రామాలను సందర్శించి విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.పడమాటితండా, గుంట్లకుంటా, కాన్వాయ్ గూడెం, కొరిపెల్లి గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకుంటూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు..గ్రామాల్లో జరిగిన ప్రచార సమావేశాల్లో ప్రజలు ఝాన్సి రాజేందర్ రెడ్డి గారికి మంచి స్పందన ఇవ్వడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది..ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి కోసం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీనే నిలదొక్కుకుంటుంది. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే మండలంలోని గ్రామాలకు మరింత అభివృద్ధి తీసుకురాగలం అని తెలిపారు.ప్రజలు తమ సమస్యలను ఆమెకు వివరించగా, వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఝాన్సి రెడ్డి గారి పర్యటనతో మండలవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రచారం మరింత బలపడిందని స్థానిక నాయకులు తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పక్షాన ప్రజాభిప్రాయం గణనీయంగా పెరుగుతోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లొ వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# తిమ్మాపూర్ మండలంలో ఎమ్మెల్యే విస్తృత ప్రచారం...

**తొలి అక్షరం/తిమ్మాపూర్,డిసెంబర్8:** తిమ్మాపూర్ మండలంలోని తిమ్మాపూర్, రామకృష్ణ కాలనీ, ఇందిరానగర్, కొత్తపల్లి, జూగుండ్ల తదితర గ్రామాల్లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నదన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే గత బీఆర్ఎస్ పాలకులు చేయలేని పని చేసి చూపించగలిగిందన్నారు. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అధికార పక్షానికి చెందిన వారిని సర్పంచులుగా గెలిపించుకుంటే గ్రామాలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. ప్రతిపక్షాలు చేసే తప్పుడు ప్రచారాలకు మోసపోకుండా అధికార పార్టీకి చెందిన వారినే సర్పంచులుగా, వార్డు సభ్యులుగా ఎన్నుకోవాలని ఆయన కోరారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో తిమ్మాపూర్ సర్పంచ్ అభ్యర్థి గంకిడి లక్ష్మారెడ్డి , రామకృష్ణ కాలనీ అభ్యర్థి దావు సుజాత - సంపత్ రెడ్డి, ఇందిరానగర్ సర్పంచ్ అభ్యర్థి సుంకే నరేందర్, కొత్తపల్లి సర్పంచ్ అభ్యర్థి గోదరి లక్ష్మీ - రాజమల్లు, నేదునూరు అభ్యర్థి రెడ్డిగాని విజయ రాణి - రాజు, లక్ష్మీదేవిపల్లి అభ్యర్థి నీలం చంద్రారెడ్డి, రామా హనుమాన్ నగర్ అభ్యర్థి వడ్లకొండ లత తిరుపతి, జూగుంట్ల అభ్యర్థి పురం నర్సమ్మ, , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ నాయకులు శ్రీగిరి రంగారావు, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, మాచర్ల అంజయ్య, పోలు రాము, రమేశ్, అనిల్, మధు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

**అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా అశోక్, విజయ్ కుమార్, కోశాధికారిగా విద్యాసాగర్ రావు.**



**తొలి అక్షరం/పెద్దపల్లి డిసెంబర్-08:** పెద్దపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవరాగాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ లో సభ్యులు పూర్తి ఏకాభిప్రాయంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు సీనియర్ జర్నలిస్టు బుర్ర సంపత్ కుమార్ గౌడ్ ప్రధాన ఎన్నికల అధికారిగా వ్యవహరించగా ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షులు చింతకింది చంద్రమొగిలి, ముఖ్య అతిథి వద్దేపల్లి రవీందర్ సమక్షంలో క్లబ్ సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సలహాదారులుగా ముస్త్యాల రవి కిషోర్, బుర్ర సంపత్ కుమార్, చింతకింది చంద్రమొగిలి, వద్దేపల్లి రవీందర్, అధ్యక్షులుగా నారయణదాస్ అశోక్, ప్రధాన కార్యదర్శి పోగుల విజయ్ కుమార్, కోశాధికారి వీరమల్ల విద్యాసాగర్ రావు, ఉపాధ్యక్షులుగా ఆకుల రమేష్, కొండ లింగమూర్తి యాదవ్, ఈదునూరి జయపాల్, సహాయ కార్యదర్శులుగా నాగులమల్యాల శివ కోటయ్యచారి, కొమిరిశెట్టి శ్రీనివాస్, మోదుంపల్లి సాగర్, కార్యవర్గ సభ్యులుగా అడిచెర్ల రమేష్, ముత్యాల కృష్ణమూర్తి, కొలిపాక కృష్ణ, తిరుమల సురేష్, సయ్యద్ నసీర్, సుంక మహేష్ ఏకగ్రవంగా ఎన్నికైనట్లుఎన్నికల అధికారి బుర్ర సంపత్ కుమార్ గౌడ్ ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు నారాయణదాసు అశోక్, పోగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ క్లబ్‌లోని సభ్యులందరి సహాయ సహకారాలతో కార్యకలాపాలను నిర్వహిస్తూ, క్లబ్‌ను బలోపేతం చేస్తామని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఆరోగ్య బీమా వంటి హక్కుల సాధన కోసం క్లబ్ తరపున పోరాటంలో ముందుంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్ కార్యాచరణపై రెండు మూడు రోజుల్లోనే కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రెస్ క్లబ్ సభ్యులు నూతన కార్యవర్గాన్ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# చందు నాయక్ ఉప్పరిగడ్డ టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి

**• కత్తెర గుర్తుకు ఓటు వేద్దాం... రూపు రేఖలు మార్చుకుందాం**



**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 08:** తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తింపు తీసుకొచ్చింది కేసీఆర్. పదేళ్ల పాలనలో అద్భుతమైన ప్రగతి సాధించిన ఘనత కెసిఆర్ ది. గ్రామాలకు దీటుగా ఉండాలనే దీర్ఘ దృష్టితో గ్రామపంచాయతీలుగా ప్రకటించి ప్రత్యేక నిధులు కేటాయించారు. కెసిఆర్ పరిపాలనలో మిషన్ భగీరథ , 24 గంటల కరెంట్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని నేటికీ ప్రతి కుటుంబం లబ్ధి పొందిందని గుర్తు చేశారు. గ్రామంలో ప్రధానంగా సిసి రోడ్డు సమస్య ఉందని, మాజీ ఎమ్మెల్యే అంజయ్య హయాంలో నిధులు మంజూరు అయ్యాయి. త్వరలో పనులు పూర్తయ్యే విధంగా కార్యచరణ రూపొందిస్తామని ఉప్పరిగడ్డ బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చందు నాయక్ స్పష్టం చేశారు. సమస్యలు అనేటివి నిరంతరం పునరావృతం అవుతుంటాయని, దానికి తగ్గట్టుగా సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి. తండాన్ని సస్యశ్యామలంగా చేస్తామన్నారు. గ్రామాలకు దీటుగా తండాను అభివృద్ధి పరుస్తామన్నారు. మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు వేయాలని అభ్యర్థించారు.

# నకిలీ తెగుళ్ల మందుతో మొక్కజొన్న పంట నష్టం

**• పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 8:** నకిలీ తెగుళ్ల మందు వల్లే మొక్కజొన్న పంట పూర్తిగా ఎండిపోయి నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలోని కొమ్మనపల్లి తండాకు చెందిన గుగులోతు రమేష్ 2 ఎకరాల 20 గుంటల్లో, భూక్య వీరు నాయక్ 2 ఎకరాల 10 గుంటల్లో మొక్కజొన్న పంట సాగు చేశారు.నెల రోజుల క్రితం తొర్రూరు లోని అన్నదాత ఎరువుల దుకాణంలో ఐపీఎల్ కంపెనీకి చెందిన టెంబో తెగుళ్ల నివారణ మందును ఇరువురు రైతులు కొనుగోలు చేసి పిచికారి చేశారు. తెగుళ్లు,కత్తెర పురుగు బెడద ఉండడంతో ఈ మందును కొనుగోలు చేసి పిచికారి చేశారు. పిచ్చికారీ చేసిన కొద్ది రోజుల్లోనే మొక్కజొన్న ఎదుగు బొదుగు లేక ఎండిపోయింది.ఈ మందు వాడిన రైతుల మొక్కజొన్న పంట ఎండిపోవడంతో రైతులు మండల వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేశారు. దీంతో సోమవారం బాధిత రైతుల మొక్కజొన్న చేనులను ఏవో రాంనర్సయ్య,ఏఈ ఓ వినయ్ వర్మ లు పరిశీలించారు.బాధిత రైతులతో మాట్లాడారు మొక్కజొన్న పంట ఎండిపోయిన ఘటనపై ఉన్నతాధికారులకు నివేదిస్తామని, కెవికె మల్యాల శాస్త్రవేత్తలను పిలిపించి పంట ఎండిపోవడానికి గల కారణాలను తేల్చుతామన్నారు. దాని ప్రకారం ఎరువుల దుకాణం వ్యాపారి ఇచ్చిన తెగుళ్ళ నివారణ మందు వల్లే నష్టం జరిగితే తప్పకుండా నష్టపరిహారం ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు పాడ్యా రమేష్, నరేందర్, మంగ్య,భూక్యా మోహన్, మంగ్య, గుగులోతు జాదూ, భాస్కర్,ఎడ్ల వెంకటరెడ్డి, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బందికి వేతనంతో కూడిన సెలవు: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**• కార్మికులు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి**



**తొలి అక్షరం/ఖమ్మం, డిసెంబర్ 8 :** పంచాయతీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో పని చేసే ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, వాణిజ్య సంస్థ, దుకాణం, వ్యాపార సంస్థలలో పనిచేసే కార్మికులకు పోలింగ్ రోజున వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి దశ పోలింగ్ జరిగే ప్రాంతాల్లో పోలింగ్ కోసం ఉపయోగిస్తున్న కార్యాలయ, విద్యా సంస్థల భవనంలో ఉన్న సిబ్బందికి, విద్యార్థులకు ఎన్నికల ముందు రోజు డిసెంబర్ 10న, అలాగే రెండవ దశ పోలింగ్ జరిగే ప్రాంతాల్లో డిసెంబర్ 13న, మూడో దశ పోలింగ్ జరిగే ప్రాంతాల్లో డిసెంబర్ 16న లోకల్ హాలిడే, ఎన్నికల రోజున ఎన్నికలు జరిగే ప్రాంతాలలో స్థానికంగా సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు. దుకాణ, వాణిజ్య సంస్థల యజమానులకు, వ్యాపార సంస్థల యజమానులు, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల సందర్భంగా తమ దుకాణ, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పని చేయుచున్న కార్మికులకు, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులకు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కొమ్మాయిగూడెం అభివృద్ధి నా ధ్యేయం



**కొమ్మాయిగూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థి మారేపల్లి మల్లారెడ్డి**

**గ్రామంలో సోలార్ సిస్టం కరెంటు ఏర్పాటు చేయిస్తా...**

**స్ట్రీట్ క్లీనింగ్ మిషన్ ఏర్పాటు చేయిస్తా...**









**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 8:** రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామం కన్నతల్లికి సేవ ఉన్న ఊరుని అభివృద్ధి చేయడంలో కంకణ బద్ధుడనై ఉన్నాను. కొమ్మాయిగూడెం ప్రజలు పెద్దలు అందరూ అవకాశం ఇవ్వండి గ్రామ అభివృద్ధికి పాటుపడతాను,యువత ఉపాధి ఏర్పాటు కోసం వివిధ రకాల కంపెనీల్లో వారి యొక్క విద్యా ర్హతను బట్టి మౌలిక సదుపాయాలను వివిధ రకాల కంపెనీలో ఉద్యోగాలు కల్పిస్తా,చదువుకున్న మహిళలకు ఏఐ కంప్యూటర్ శిక్షణ ఇప్పిస్తాగ్రామంలో మా పెద్దలు ప్రైమరీ స్కూలుకు రెండు ఎకరాల స్థలం ఇచ్చినారు.మా తండ్రిహైస్కూల్ కు మూడు ఎకరాల సొంత స్థలం ఇవ్వడం జరిగింది.క్రీడా ప్రాంగణం కోసం 30 గుంటల స్థలం ఇవ్వడం జరిగినది.గ్రామంలోని యువకులకు క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేస్తా,రైతులకు పర్మినెంట్ కళ్ళం ఏర్పాటు చేయిస్తా,ఎస్సీ సోదరులకు సుమారు రెండు లక్షల రూపాయల ఖర్చుతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తా,మినీ ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తా,గ్రామంలో పర్మినెంట్ మంచినీటి సౌకర్యం,గ్రామంలో మొక్కలను విరివిగా నాటడం జరుగుతుంది.కొమ్మాయిగూడెం టు వెలిమినేడు బిటి రోడ్డు ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో ఏర్పాటు చేయిస్తా,కొమ్మాయిగూడెం నుంచి చెరువు మీదుగా చిట్యాల రోడ్డుకు వెళ్లే మార్గంలో ఐదు ఫీట్ల హైట్ వచ్చే విధంగా మట్టి రోడ్డు ఏర్పాటు చేయిస్తా,గత 30 సంవత్సరాల నుంచి ప్రైమరీ స్కూల్లో వాలంటీర్ టీచర్ ను ఏర్పాటు చేయించిన,గ్రామంలో మొదటి నుండి చివరి వరకు ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో సిసి రోడ్డు వేయించి సెంటర్ లైట్ సిస్టం ఏర్పాటు చేస్తా,రోడ్డుకు ఇరువైపులా గ్రామంలో ప్రతి గల్లీకి సీసీ రోడ్డు ఏపిస్తా,ఇందిరమ్మ ఇండ్లకు ఇండ్ల స్థలం లేని వారికి 50 గజాల చదరపు స్థలం ఇవ్వడం జరుగుతుంది.శివాజీ యూత్ మినీ స్టేడియం ఏర్పాటు చేసి వారికి మూడు గుంటల స్థలం ఇవ్వడం జరిగింది.గ్రామంలో మాదకద్రవ్యాలను అరికట్టడం జరుగుతుంది,మహిళా సంఘాల వారికి ఎమ్మెల్యే సహకారంతో సంఘం భవనం నిర్మాణం అదనపు ఖర్చులు అయితే సొంతంగా భరిస్తా,లారీ డ్రైవర్ అసోసియేషన్ వారికి 100 గజాల చదరపు స్థలం ఇవ్వడం జరిగింది వారికి సొంతంగా భవనం ఏర్పాటు చేస్తా,రజక సోదరులకు మడేల్ గూడెం నిర్మాణం కోసం 200 చదరపు గజాల భూమి విరాళంగా ఇవ్వడం జరిగింది కొమ్మాయిగూడెం గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో ఉండే విధంగా చేస్తానన్నారు.


# పదేళ్ల వికాసానికి... రెండేళ్ల విధ్వంసానికి మధ్య పోరు

**ప్రజల తీర్పే భవిష్యత్ దిశను నిర్ణయిస్తుంది.ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి**

**మోత్కులగూడా గ్రామ అభివృద్ధి నా బాధ్యత**

**బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి జెట్ట లావణ్య, రమేష్ భారీ మెజార్టీతో గెలిపించండి.**









**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 08:** నందిగామ మండలం మోత్కులగూడాస్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా పదేళ్లపాటు సాగిన అభివృద్ధి పంథాను%ూ% గత రెండేళ్లలో చోటుచేసుకున్న నిర్వీర్యతను ప్రజలు తూలన వేసి నిర్ణయం తీసుకునే సమయం వచ్చిందని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మోత్కులగూడా గ్రామంలో బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి జట్ట లావణ్య రమేష్ తరఫున ఆయన ప్రచారంలో పాల్గొన్నారు.**అభివృద్ధే లక్ష్యం%ూ% జెట్ట లావణ్య రమేష్ కు ప్రజా ఆశీర్వాదం అవసరం** గ్రామ అభివృద్ధిని వేగవంతం చేయాలంటే అనుభవం, నిబద్ధత కలిగిన నాయకత్వం అవసరమని, లావణ్య రమేష్ అదే విశ్వాసంతో ముందుకు వస్తున్నారని చెప్పారు.ఉంగరం గుర్తుకు ఓటు వేయండి%ూ% అభివృద్ధి పనులు పొందేందుకు మీ ఓటు కీలకమని పిలుపునిచ్చారు.**మాట ఇస్తే నిలబెట్టుకుంటాం. ఐదేళ్లు మీ సేవలోనే** గ్రామ సమస్యల పరిష్కారంలో ఇప్పటివరకు చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ ఎమ్మెల్సీ ఇలా అన్నారు.మీరు ఒక్కసారి నమ్మి ఓటు వేస్తే, మేము ఐదేళ్లు నిరంతరం సేవ చేస్తాం. ప్రజల వద్దే, సమస్యల మధ్యలోనే ఉంటాం. హాస్పిటల్ బిల్లులు తగ్గించడం నుంచి%ూ% చివరి వరకు ప్రజల పక్కనే నిలబడటమే మా పని.అభివృద్ధి పనుల జాబితాతోపాటు, సీసీ రోడ్లు, డ్రైనేజ్, వీధి లైట్లు, పింఛన్లు వంటి అంశాలను గ్రామానికి చేరవేయడంలో వెనుకాడబోమని స్పష్టం చేశారు. అవసరమైతే వ్యక్తిగత నిధులతోనైనా పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.**దేనికైనా తెగించి సాధించే సత్తా స్వభావం తమది.ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి.** ప్రజల కోసం పోరాడటంలో తాము ఎప్పుడూ ముందుంటామని, అభివృద్ధికి అడ్డు వచ్చిన వారెవరైనా%ూ% దేగించి సాధించే ధైర్యం మాలో ఉందని ఆయన స్పష్టం చేశారు.గ్రామంలో రాజకీయ విభేదాలు సహజం అయినప్పటికీ, అవి అభివృద్ధి మార్గాన్ని అడ్డుకోవద్దని, మంచి నాయకత్వాన్ని ముందుకు తేవడం ప్రజా ప్రయోజనమని ఎమ్మెల్సీ సూచించారు. మాజీ సీఎం కేసీఆర్ అమలు చేసిన పథకాలను గుర్తుచేస్తూ%ూ% ఇంటింటికీ మిషన్ భగీరథ నాణ్యమైన తాగునీరు,24 గంటల కరెంటు,సంక్షేమ పథకాల విస్తృతి,సామాజిక భద్రతా పింఛన్లు పంపిన వంటి అనేక సంక్షేమాలు ప్రతి గడప పొందాయని గుర్తు చేశారు.కేసీఆర్ పాలనలో వేసిన అభివృద్ధి పునాది ఇప్పటికీ ప్రజల జీవితాల్లో ఆనవాళ్లు చూపుతోందని అన్నారు.**గ్రామంలో ఆడబిడ్డ జననానికి రూ.5,000 ఫిక్స్‌డ్ డిపాజిట్** గ్రామంలో ఆడశిశువు పుట్టిన ప్రతి ఇంటికి రూ.5,000 ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తామని సర్పంచ్ అభ్యర్థి జట్ట లావణ్య వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామాభివృద్ధికి, మహిళా శక్తిని ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా చేపట్టనున్నట్లు తెలిపారు.గ్రామంలో పలు సమస్యలను ఇప్పటికే తన సహకారంతో పరిష్కరించుకున్న విషయాన్ని గుర్తు చేశారు.మిగిలిన సమస్యలు త్వరలోనే పరిష్కార దిశలోకి తీసుకురావడానికి కట్టుబడి ఉన్నామని అన్నారు. జెట్ట రమేష్ కుటుంబం ప్రజల కోసం నిరంతరం పని చేస్తోందని, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో వారు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. అభివృద్ధి సాధించే సమర్థవంతమైన నాయకురాలు గిట్ట లావణ్య రమేష్ లను భారీ మెజార్టీతో గెలిపించుకొని గ్రామాన్ని ఆదర్శంగా నిలిచేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# యువ శక్తితో మీ ముందుకు వచ్చాను... అభివృద్ధి నా బాధ్యత

**ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి.**

**సేవ చేసే భాగ్యం కల్పించండి**

**మామిడిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గంగ్యాడ అనిల్ రెడ్డి**





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 08:** మామిడిపల్లిలో ప్రజాసమస్యలను గుండెకు హత్తుకొని, గ్రామాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని, యువశక్తికి ప్రాధాన్యం ఇవ్వాలని భావించిన అభిమానుల పిలుపుతో సర్పంచ్ అభ్యర్థిగా గంగ్యాడ అనిల్ రెడ్డి బరిలోకి దిగారు. యువత రాజకీయాల్లోకి వస్తే గ్రామాలు మారుతాయని, కొత్త ఆలోచనలు, కొత్త దారులు గ్రామానికి దక్కుతాయని విశ్వసిస్తున్నానని అనిల్ రెడ్డి స్పష్టం చేశారు.ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనకు ఆశీర్వాదం అందించాలని ప్రజలను కోరారు. గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి పారదర్శక పరిపాలనను అందిస్తానని భరోసా ఇచ్చారు.గతంలో ఏ పదవి లేకుండానే అనేక సమస్యలను పరిష్కరించి ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించిన అనిల్ రెడ్డి.ఈసారి ప్రజలే తన బలమని చెప్పారు. ప్రచారంలో పాల్గొన్న వార్డు సభ్యులు, గ్రామంలోని యువత, పెద్దలు ప్రజలు కలిసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ మౌలిక వసతులు,పాడైపోయిన సిసి రోడ్లు,విద్యా వ్యవస్థలో వెనుకబాటు, నిరుపేదలకు ఇండ్ల మంజూరు, పెన్షన్ల పంపిణీలో ఉన్నఇబ్బందులు, శుభ్రమైన నీటి సరఫరా, చెరువుల పునరుద్ధరణ మరియు సాగు నీటి సమస్యలు ప్రధానంగా ప్రచారంలో తమ దృష్టికి వచ్చాయని, గెలిపిస్తే ఒక్కో సమస్యకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో స్పష్టమైన పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. పనితనం చేసే నాయకులను ఎన్నుకున్నప్పుడే గ్రామం పురోగతిని సాధిస్తుంది. ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఎన్నికల్లో తప్పటడుగులు వేయవద్దు.మీరు వేసే ప్రతి ఓటు మామిడిపల్లి భవిష్యత్తును నిర్ణయిస్తుందని ప్రజలను కోరారు.గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి, యువతకు ఉద్యోగ అవకాశాలు, రైతులకు సౌకర్యాలు, మహిళలకు ఆర్థిక వనరులు అందించేందుకు కట్టుబడి ఉన్నానని తెలిపారు.ఉంగరం గుర్తుకు మీ ఓటు.మామిడిపల్లి అభివృద్ధికి మొదటి అడుగుఅని అభిమానులు, గ్రామ పెద్దలు, యువత కలిసి ప్రజలను పిలుపునిచ్చారు. ప్రజాసేవే ప్రధాన లక్ష్యమని, అభివృద్ధి పథంలో మామిడిపల్లిని ముందుకు తీసుకెళ్లడం తన బాధ్యతగా భావిస్తున్నానని అనిల్ రెడ్డి పేర్కొన్నారు.

## కాన్సెప్ట్‌ను పూర్తిగా అవగాహన చేసుకొని చదవాలి

**- సైకాలజీ లెక్చరర్ నాగేశ్వరరావు**



**తొలి అక్షరం/ప్రొద్దుటూరు డిసెంబర్ 08:-** విద్యార్థులు కాన్సెప్ట్ ను పూర్తిగా అవగాహన చేసుకొని చదవాలని సైకాలజీ లెక్చరర్ నాగేశ్వరరావు సూచించారు. సోమవారం స్థానిక నందిని క్లాత్ మార్కెట్ లోని జెవివి కార్యాలయం లో టెట్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు శాసనమండలి మాజీ సభ్యులు %ఽ% జెవివి రాష్ట్ర అధ్యక్షులు కె. ఎస్. లక్ష్మణరావు పంపిన సైకాలజీ మెటీరియల్స్ ను సైకాలజీ ఎక్స్పర్ట్స్ ప్రొఫెసర్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు విద్యార్థులతో మాట్లాడుతూ క్వశ్చన్ పేపర్ అప్లికేషన్ ఓరియెంటెడ్ గా వస్తోందని, కాన్సెప్ట్ ను పూర్తిగా అవగాహన చేసుకొని చదవాలని ఈ మెటీరియల్ ను అందరూ బాగా చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండరును ప్రభుత్వం విడుదల చేయాలని, ఉద్యోగాల ఇవ్వలేని స్థితిలో నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు సునీత, ప్రధాన కార్యదర్శి రాజేష్, కళ్యాణ్ కృష్ణ, కో ఆర్డినేటర్ బాల నరసింహులు, విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**వీఆర్వోలు ప్రజలకు అందుబాటులో ఉండాలి**




**తొలి అక్షరం/ఓబులవారిపల్లి డిసెంబర్ 08:-** రెవిన్యూ పరమైన ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం మార్గాలు చూపాలని ఓబులవారిపల్లి తాసిల్దార్ యామిని సూచించారు. సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా ఆమె మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు రెవిన్యూ పరమైన భూ సమస్యలు అలాగే. ప్రజలకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం మార్గాల చూపాలని ఏవైనా ప్రజా వినోదులు వచ్చినప్పుడు వారం రోజుల్లోపు. ఆ సమస్యకు పరిష్కారం చూపి లేదంటే పరిష్కారం చూపలేని రాతపూర్వకంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్న అవి పై అధికారులు దృష్టికి తీసుకురావాలన్నారు అంతే కాకుండా ఎక్కడైనా ప్రభుత్వ భూములు వాగులు వంకలు గుట్టలు ఆక్రమణ గురైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె సూచించారు అదేవిధంగా రెవెన్యూ కార్యాలయం చుట్టూ రైతులను తిప్పుకోకుండా భూ సమస్యలు భూమి కొలతలు సమస్యలను పరిష్కరించాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ మల్లికార్జున రెడ్డి వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు

## సీఎం సహాయనిధి ప్రజలకు ఆర్థిక భరోసా

**- ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే అరవ శ్రీధర్**

**తొలి అక్షరం/ఓబులవారిపల్లి డిసెంబర్ 08:-** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని చిట్వేలు మండలంలో సీఎం సహాయ నిధి చెక్కులను సోమవారం ప్రభుత్వ విప్పు. ఎమ్మెల్యే ఆర్వ శ్రీధర్ మరియు కూడా చైర్మన్ ముక్కారూపానందరెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి లు సీఎం సహాయనిధి శత్రువులు పంపిణీ చేశారు చిట్వేలు మండలంలో పలు పంచాయతీలలో సీఎం సహాయ నిధి లబ్ధిదారులకు దాదాపు 8 లక్షల రూపాయలు చెక్కులను పంపిణీ చేశారు అన్ని విధాల రాష్ట్ర ప్రభుత్వం సీఎం సహాయ నిధి లబ్ధిదారులకు ఒక ఆర్థిక భరోసాగా ఈ బృహత్తర కార్యక్రమాన్ని కులమతాలకు అతీతంగా పార్టీలకతీతంగా. మంజూరు చేయించి పంపిణీ చేస్తున్నామన్నారు గతంలో ఎన్నడు లేని విధంగా ఈ రెండు సంవత్సరాలలో దాదాపు లక్షల రూపాయలు సహాయ నిధిని చెక్కులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కూటమి నాయకులు నరసింహ పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు



## అవినీతి రహిత సమాజమే మనందరి లక్ష్యం

**- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**తొలి అక్షరం/హన్మకొండ,డిసెంబర్8:** అవినీతి రహిత సమాజం ఏర్పాటు చేయడం మన అందరి లక్ష్యమని వరంగల్ సీపీ తెలిపారు. అవినీతి వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన ర్యాలీని వరంగల్ పోలీస్ కమిషనర్ జండా ఊపి ప్రారంభించారు. హనుమకొండ జూనియర్ కళాశాల నుండి అశోక సెంటర్ వరకు నిర్వహించిన ఈ అవగాహన ర్యాలీలో విద్యార్థులతో పాటు, స్వచ్ఛంద సంస్థలకు సభ్యులు, ఏసీబీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అవినీతిని నిర్మూలించడం ద్వారా దేశాభివృద్ధి జరుగుతుందని భవిష్యత్తులో అవినీతి నిర్మూలనలో విద్యార్థి, యువత పాత్ర చాలా కీలకమని ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం అందించాలని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ డి. ఎస్పీ సాంబయ్య ఇన్స్ స్పెక్టర్ రాజు ఇతర ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.

## నిబంధనలు అతి క్రమించి వాహనం నడిపితే చర్యలు తప్పవు

**- ట్రాఫిక్ అదనపు డిసిపి ప్రభాకర్ రావు**





**తొలి అక్షరం/హన్మకొండ,డిసెంబర్8:** వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి వాహనం నడిపితే చట్ట పరమైన చర్యలు తప్పవని ట్రాఫిక్ అదనపు డిసిపి తెలిపారు. ట్రై సిటీ పరిధిలో నిన్న నిర్వహించి న డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ ల్లో పట్టుబడిన వాహన దారులకు ట్రాఫిక్ శిక్షణ కేంద్రంలో అదనపు డిసిపి ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు కౌన్సలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహన దారులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ మీ కుటుంబ యోగక్షేమాలను దృష్టిలో పెట్టుకొని మద్యం సేవించి వాహనం నడపటం ప్రమాదకరమని ఇలా మద్యం సేవించి వాహనం నడపటం ద్వారా జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అలాగే మైనర్లకు వాహనాలు అందజేయవద్దని, అలా చేస్తే వాహన యజమానిపై కేసు నమోదు బడుతుందని, వాహన దారులు తప్పక హెల్మెట్ ధరించడంతో పాటు లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు కలిగి వుండాలని ముఖ్యంగా వాహనంపై ప్రయాణించే సమయంలో సెల్ ఫోన్ మాట్లాడవద్దని అదనపు డిసిపి వాహనదారులకు సూచించారు. ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్ తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కమిషనర్ పరిధిలో కొనసాగుతున్న ఆకస్మిక తనిఖీలు

**- తనిఖీల్లో పాల్గొన్న వరంగల్ సీపీ**



**తొలి అక్షరం/హన్మకొండ,డిసెంబర్8:**

వరంగల్ సీపీ ఆదేశాల మేరకు ట్రైసిటీ పరిధిలో పోలీసు సిబ్బంది సోమవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నారు. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని కాలనీలను దిగ్బంధం చేసి ముమ్మరంగా సోదాలు చేస్తున్నారు. అనుమానిత వ్యక్తుల వాహనాలు, ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఎవరైనా అనుమానితులు కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచిస్తున్నారు.

# రసవత్తరంగా మారిన గుండెపుడి సర్పంచ్ అభ్యర్థుల రాజకీయం

**గతం నుంచి చూసుకుంటే రాజకీయాల యందు గుండెపూడి రాజకీయాలే వేరయ**

**పార్టీ టికెట్ రాకపోవడంతో రూట్ మారిన సర్పంచ్ అభ్యర్థుల రాజకీయం**

**మొన్నటిదాకా ఓకే పార్టీలో కలిసి తిరిగిన అభ్యర్థులకె ఇప్పుడు పోటీ**

**టికెట్ రాకపోవడంతో బిఆర్ఎస్ కండువా కప్పుకున్న కాంగ్రెస్ నేత**

**ఇద్దరూ బలమైన లీడర్లే ఎవరు గెలుస్తారా అని ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న ఓటర్లు**



కాంగ్రెస్ అభ్యర్థిగా పెద్దపులి శ్రీనివాస్



బిఆర్ఎస్ అభ్యర్థిగా దుబాకు రవి

**తొలి అక్షరం/మరిపెడ డిసెంబర్ 8:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో రసవత్తరంగా మారిన గుండెపుడి రాజకీయం మొన్నటిదాకా ఒకే పార్టీలో కలిసి తిరిగిన నేతలే ఇప్పుడు ప్రధాన పోటీదారులు అయ్యారు వివరాల్లోకి వెళితే కాంగ్రెస్ పార్టీ నుంచి సర్పంచ్ అభ్యర్థులుగా పెద్దపులి శ్రీనివాస్ దుబాగ్ పంతుల్య కుటుంబం పోటీ పడ్డారు చివరికి కాంగ్రెస్ పార్టీ నుంచి ఆ అవకాశం పెద్దపులి శ్రీనివాస్ కి దక్కింది దాంతో నిరాశ చెందిన దుబాక్ పంతుల్య కుటుంబ సభ్యులు ఎలాగైనా ఈసారి పోటీ చేయాలని పట్టుబట్టి బిఆర్ఎస్ గ్రామ నేతలతో మాట్లాడి మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ సమక్షంలో బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు దీంతో ఒక్కసారిగా గ్రామ రాజకీయమే మారిపోయింది ఇద్దరు బలమైన అభ్యర్థుల మధ్య పోటీ నెలకొంది దీంతో గ్రామస్తులు అంత ఎవరు గెలుస్తారా అని ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు ఇద్దరు బలమైన నేతలే ఎవరి ప్రస్థానం ఏంటో ఇప్పుడు చూద్దాం**కాంగ్రెస్ పెద్దపులి శ్రీనివాస్ గ్రామంలో పరిచయం అక్కరలేని పేరు** గ్రామంలో చిన్నపిల్లల దగ్గర నుంచి మొదలుకొని ముసలి వాళ్ళ దాకా అన్ని కులాల వాళ్లతో కలివిడిగా కలిసిపోయే మనస్తత్వం కలిగినవాడు గ్రామంలో యువకుడిగా ఉన్నప్పటి నుంచే రాజకీయ ప్రస్తానాన్ని మొదలుపెట్టి ఒకసారి వార్డు మెంబర్ గా గెలిచి అలాగే సైడ్ వ్యాపారంగా జెసిబి వరి కోత మిషన్ లను నడిపిస్తూ గ్రామంలో అందరికీ నోటెడ్ అయిపోయాడు అలాంటి వ్యక్తికి సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు కచ్చితంగా గెలుపు మాదే అంటున్నారు**టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పంతుల్య కుటుంబం గతంలో ఓడిపోయిన సింపతి ఈసారి కలిసోస్తుందా** రెండుసార్లు ఓడిపోయి మూడోసారి బరిలో నిలబడుతున్న దుబాకు పంతుల్య కుటుంబం ఈసారి సర్పంచ్ అభ్యర్థిగా కుటుంబాన్ని బరిలోకి దించాడు మొన్నటిదాకా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగిన ఆయన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ టికెట్ నిరాకరించడంతో ఎలాగైనా పోటీ చేయాలని టిఆర్ఎస్ లో చేరారు కండక్టర్గా విధులు నిర్వహిస్తున్న ఆయన తమ కుటుంబ సభ్యులను ఈసారి అభ్యర్థిగా నిలబెట్టారు సున్నిత మనస్తత్వం కలిగిన వ్యక్తిగా గ్రామంలో ఆయనకు గుర్తింపు దీంతో బిఆర్ఎస్ పార్టీకి కొండంత బలం చేకూరినట్టుగా నాయకులు కార్యకర్తలు భావిస్తున్నారు ఎలాగైనా ఈసారి బిఆర్ఎస్ పార్టీ గ్రామంలో గెలిచి తీరుతాం అని నాయకులు కార్యకర్తలు అంటున్నారురెండు పార్టీలు పోటాపోటీగా మేము అంటే మేము గెలుస్తాం అంటున్నారు కానీ ప్రజల నాడి ఎలా ఉంది గెలుపు అవకాశాలు ఎవరికి ఎక్కువ ఉన్నాయి అనేది కొన్ని రోజులు వేచి చూడాలి

# బీఈడీ చదువుతూనే తండా కోసం యుద్ధం స్వగ్రామమే మొదటి ప్రాధాన్యత అంటూ ఎన్నికల బరిలోకి దిగిన అఖిల మీ బిడ్డ

**చదువు పూర్తి చేసి ఉద్యోగం కాదు ముందు సర్పంచ్ కావాలి గ్రామాభివృద్ధి సంకల్పంతో ముందుకు నడిచిన ఆడబిడ్డ అఖిలనే**

**నేను చదువుతోంది గ్రామం కోసమే సర్పంచ్ అయితేనే మార్పు సాధ్యమన్న పట్టుదలతో తండా ప్రజల ఆశీస్సులు కోరుతున్న మీ ఇంటి అమ్మాయి**

**బీఈడీ అమ్మాయి లక్ష్యం మార్పు వస్త్రం తండా అభివృద్ధి కోసమే సర్పంచ్ గా పోటీకి మీ ఇంటి ఆడబిడ్డ అఖిల**







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 8:** వస్త్రం తండాలో గ్యాంగ్ తండ, కొత్త తండ, బక్క చంద్రు తండ, అమర్ సింగ్ తండ ఈసారి ఎన్నికలు ఒక సరికొత్త మలుపు తిరిగాయి ఎంబీఏతో పాటు ప్రస్తుతం బీఈడీ చదువుతున్న యువ అభ్యర్థి అఖిల అందరి దృష్టిని ఆకర్షిస్తోంది చదువుతో పాటు గ్రామానికి సేవ చేయాలన్న తపనతో సర్పంచిగా అయితేనే మనం గ్రామాన్ని అభివృద్ధి చేయగలమన్న బలమైన సంకల్పంతో ఆమె ఇండిపెండెంట్గా బరిలో నిలిచింది ఆమె మీ బిడ్డ మీ ఆడబిడ్డ అని తండా ప్రజలకు స్పష్టం చేస్తోందివిద్యతో వచ్చిన స్పష్టత సేవ చేయాలన్న ధైర్యం స్వార్థం లేని మనసు ఈ మూడు లక్షణాలే ఆమెకు బలం పెద్ద ఉద్యోగం వదులుకోవడమే కాదు చదువు పూర్తవకముందే గ్రామం కోసం పని చేయాలన్న తపనతో ఆమె ఈ సాహసం చేసింది ఎన్నేళ్లగా చూసిన పాత రాజకీయాలు వాగ్దానాలు కాకుండా ఈసారి అభివృద్ధి కోసమే తాను నిలబడినట్లు అఖిల చెబుతోందితండ్రిలా కాపాడే ధైర్యం తల్లిలా చూసే ప్రేమ చెల్లిలా అక్కలా ఉండే అంకితభావం అఖిల నాయకత్వంలోని ప్రత్యేకతలు చిన్ననాటి నుంచే తండా సమస్యలు నీటి కొరత విద్య లోపం రోడ్ల బాధలను చూస్తూ పెరిగిన అఖిల నాకు రాజకీయాలు అవసరం లేదు కానీ నా గ్రామానికి అభివృద్ధి అవసరం అనే సంకల్పంతో ముందుకొచ్చిందితండాలోని పెద్దలు మహిళలు యువత అంతా ఈ చిన్ని వయసులో మన తండాను మార్చాలని ముందుకు వచ్చింది అఖిల ఒక్కరే ఇలాంటి అమ్మాయికి ఓటు వేయకపోతే అభివృద్ధి ఎలా వస్తుందని ప్రశ్నిస్తున్నారు ఆమె అభివృద్ధి మార్గాన్ని ఎంచుకోవడానికి ప్రధాన కారణం విద్య ద్వారానే మార్పు సాధ్యం అనే నమ్మకంఅఖిల అభివృద్ధి దిశలో ప్రకటించిన ప్రధాన హామీలు తండా మార్పుకు బ్లూప్రింట్నేను గెలిచిన 100 రోజుల్లోనే గ్రామపంచాయతీ శంకుస్థాపన నిర్మిస్తాప్రతి వీధికి సీసీ రోడ్లు ఇంటింటికి 24 గంటల తాగునీరు వాడవాడకు వాటర్ ట్యాంకులు సౌర వీధి దీపాల ద్వారా శాశ్వత వెలుగు ఆరోగ్య ఉపకేంద్రం మనబడి పునరుద్ధరణతో పాటు ట్యూషన్ సెంటర్ గ్రంథాలయం రోజూ మూడు పత్రికలు పంట నిల్వ గోదాం సీసీ కల్లు మరుగుదొడ్లు డ్రైనేజీలు పిల్లల కోసం ప్లేగ్రౌండ్ నిరుద్యోగుల కోసం డిజిటల్ లైబ్రరీ కోతుల బెడద నిర్మూలన బెల్టు షాపుల తొలగింపు రైతులకు మద్దతుగా ఉపాధి హామీ పథకం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లుస్వార్థ రహిత పాలన హామీతో బౌండ్పేపర్పై దుర్వినియోగం అస్సలు లేదని అఖిల హామీ ఇచ్చిందితండా ప్రజలకు అఖిల హృదయపూర్వక పిలుపునా సామర్థ్యంతో కాదు మీ ఆశీర్వాదాలతోనే తండా మారుతుంది స్వార్థపరుల చేత మన తండాను తాకట్టు పెట్టొద్దు బీఈడీ చదువుతూ కూడా మీ కోసం వచ్చిన మీ బిడ్డ మీ ఆడబిడ్డ అఖిలకి ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి మార్గాన్ని నేను మీతో కలిసి నిర్మిస్తాను

# మీట్యా తండా మార్పుకు ముందడుగు... బీఆర్ఎస్ రెబల్ శిల్పా రవి నాయక్ అభివృద్ధి హామీలతో ప్రచారం

**ఫుట్బాల్ గుర్తుకే ఓటేయాలని శిల్పా పిలుపు**

**వీధిలైట్లు, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీతండా ముఖ్య సమస్యలపై స్పష్టమైన ప్రణాళిక**




**తొలి అక్షరం/ఇనుగుర్తి డిసెంబర్ 8:** ఇనుగుర్తి మండలంలో ఉన్న మీట్య తండా సర్పంచ్ ఎన్నికలు వేడెక్కుతున్నాయి. గిరిజన తండాలకు ప్రత్యేకంగా ఎదురయ్యే సమస్యలు, బేసిక్ సదుపాయాల లేమి ప్రజలను ఇబ్బంది పెడుతున్న తరుణంలో, బీఆర్ఎస్ రెబల్ అభ్యర్థి బానోతు శిల్పా రవి నాయక్ ప్రచారం గ్రామంలో కొత్త ఆశలు రేకెత్తిస్తోంది.తండా వీధుల్లో గిరిజన మహిళలు, వృద్ధులు, యువతతో మాట్లాడుతూ అవి ఎదుర్కొంటున్న ఇబ్బందులను శ్రద్ధగా విన్న శిల్పా, సమస్యలన్నిటిని నేరుగా నమోదు చేసుకుంటూ ముందుకు సాగారు. ఇంటింటి వద్ద చేరుకున్నప్పుడు ప్రజలతో ఆమె మాట్లాడే తీరు, సానుకూల దృష్టి ప్రచారానికి ప్రత్యేకతను తెచ్చింది.ప్రచారంలో శిల్పా మాట్లాడుతూ “తండా జీవితం నాకు బాగా తెలుసు. ఇక్కడ వర్షాకాలం వస్తే రోడ్లు ఉండవు. ఎండాకాలం వస్తే నీరు ఉండదు. రాత్రి వేళ వీధిలైట్లు లేక ప్రజలు భయంతో కదలలేరు. ఈసారి ఫుట్బాల్ గుర్తుకే ఓటు వేసి నన్ను గెలిపిస్తే, మీట్య తండా అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారాలు తీసుకొస్తాను” అని స్పష్టం చేశారు.**తండా అసలు సమస్యలకు శిల్పా ఇచ్చిన హామీలు:** వీధిలైట్ల ఏర్పాటుచీకటి సమస్యకు ముగింపు రాత్రివేళ మారుమూల తండాల్లో చీకటి మరింత ప్రమాదకరం. చిన్నపిల్లలు, మహిళలు బయటకు రావడానికే భయపడుతారు.దీనిపై శిల్పా “తండా మొత్తం స్ట్రీట్లైట్లు ఏర్పాటు చేసి, రాత్రి భద్రతను పెంచుతా” అని చెప్పారు.**తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం** ఎండాకాలంలో బోర్లు ఎండిపోవడం వల్ల ప్రజలు ఇళ్ళు దాటి దూరాలకు వెళ్లి నీళు తెచ్చుకునే పరిస్థితి ఉంది.“తండా కోసం ప్రత్యేక పైప్లైన్, నీటి నిల్వ ట్యాంక్ నిర్మాణం చేపడ్తా” అని హామీ ఇచ్చారు.**గుంతల రోడ్లకు మెరుగైన CC రోడ్లు** వర్షాలు పడితే తండా రహదారులు పూర్తిగా దెబ్బతిని, వాహనాలు పోవటం చాలా కష్టం అవుతుందని ఆమె గుర్తించారు.“గ్రామ ప్రధాన రోడ్డు నుంచి ప్రతి వాడ వరకు CC రోడ్లు వేయించేందుకు ప్రాధాన్యం ఇస్తా” అన్నారు.**డ్రైనేజీ, శుభ్రతుస్వచ్ఛతకు ప్రత్యేక ప్రణాళిక** వర్షాకాలంలో కాలువలు నిండిపోవడం, మురుగు నీరు రోడ్లలో నిలవడం ప్రజలకు ఇబ్బందిగా మారుతుందని శిల్పా పేర్కొన్నారు.“తండాలో డ్రైనేజీ లైన్ను పూర్తిగా పునర్వ్యవస్థీకరిస్తా. చెత్త సేకరణ వ్యవస్థను శుభ్రంగా నడుపుతా” అని చెప్పారు.**గిరిజన జీవన విధానానికి మద్దతు** గిరిజన కళలు, సంప్రదాయాలు, పండుగలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తానని శిల్పా వివరించారు.“తండా సంస్కృతి మన అందరి ఆస్తి. దానికి రక్షణ, ప్రోత్సాహం రెండు ఇస్తా” అని తెలిపారు.**మహిళలు, యువత కోసం ప్రత్యేక కార్యక్రమాలు** మహిళలకు స్వయం ఉపాధి, యువతకు జాబ్ ట్రైనింగ్, క్రీడాకారులకు ప్రోత్సాహంఇవన్నీ శిల్పా ప్రణాళికలో ఉన్నాయి.ప్రచారంలో ప్రజల స్పందన శిల్పాపై విశ్వాసాన్ని చూపిస్తోంది. తండా ప్రజలను అర్థం చేసుకుని మాట్లాడే తీరు, సమస్యలను నేరుగా పట్టికలో నమోదు చేసుకోవడం ఆమె ప్రచారం మరింత బలపర్చింది.

# నేటి నుంచే భారత్, దక్షిణాఫ్రికా టీ20 సిరీస్



## తొలి టీ20 మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి
## శుభ్‌మన్ గిల్, హార్దిక్ పాండ్యా రీఎంట్రీ..
## కుల్దీప్ యాదవ్‌పై వేటు పడే అవకాశం?

దక్షిణాఫ్రికా టీమ్ ప్రస్తుతం భారత పర్యటనలో ఉంది. టెస్టు సిరీస్‌ను దక్షిణాఫ్రికా క్లీన్ స్వీప్ చేసుకోగా వన్డే సిరీస్‌ను భారత్ కైవసం చేసుకుంది. ఇక 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ మంగళవారం, డిసెంబర్ 9 నుంచి ప్రారంభం కానుంది. ఇందునలో ఎవరు విన్ అవుతారోనని క్రికెట్ ఫ్యాన్స్ అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో బ్యాటింగ్ చేస్తుండగా శుభ్‌మన్ గిల్ గాయపడ్డాడు. కేవలం మూడు బంతులు మాత్రమే ఎదుర్కొన్న గిల్ కి మెడ పట్టేయడంతో.. అతడు మైదానాన్ని వీడాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో గిల్ బ్యాటింగ్‌కు దిగలేదు. ఈ క్రమంలో రెండో టెస్టుతో పాటు మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు దూరం అయ్యాడు. అయితే ఇప్పుడు పూర్తి ఫిట్‌నెస్ సాధించడంతో టీ20 సిరీస్‌కు ఎంపిక అయ్యాడు. ఇప్పటి వరకు భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య 31 టీ20 మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో భారత్ 18 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా.. 12 మ్యాచ్‌ల్లో దక్షిణాఫ్రికా విజయం సాధించింది. మరో మ్యాచ్‌లో ఫలితం తేలలేదు. ఇక స్వదేశంలో భారత్ 5 మ్యాచ్‌ల్లో గెలవగా.. దక్షిణాఫ్రికా 4 మ్యాచ్‌ల్లో గెలిచింది. అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్ ముందు జరుగుతున్న ఈ సిరీస్ ఇరు జట్లకు కీలకంగా మారింది. టీ20ల్లో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియా.. అదే దూకుడు కనబర్చాలని భావిస్తుండగా.. డిఫెండింగ్ ఛాంపియన్‌కు దిమ్మతిరిగే షాకివ్వాలని సౌతాఫ్రికా పట్టుదలతో ఉంది. దాంతో ఈ తొలి టీ20 మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. గాయాలతో భారత జట్టుకు దూరమైన టీమిండియా వన్డే, టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్, స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా రీఎంట్రీ ఇచ్చారు. కటక్ టీ20తో మైదానంలోకి అడుగుపెట్టనున్నారు. ఈ ఇద్దరి రాకతో టీమిండియా బలం పెరగ్గా.. టీమ్ కాంబినేషన్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.మెడ నొప్పితో సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌తో పాటు టీ20 సిరీస్‌కు దూరమైన శుభ్‌మన్ గిల్.. అభిషేక్ శర్మతో కలిసి ఓపెనింగ్ చేసే అవకాశం ఉంది. దేశవాళీ క్రికెట్ టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అభిషేక్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. ప్రస్తుతం అతను సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. సూర్యకుమార్ యాదవ్ మూడో స్థానంలో ఆడనుండగా.. హైదరాబాద్ స్టార్ తిలక్ వర్మ నాలుగో స్థానంలో బరిలోకి దిగనున్నాడు. గత కొంత కాలంగా పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న సూర్యకుమార్ యాదవ్‌కు ఈ సిరీస్ కీలకంగా మారనుంది. అతనిపై విమర్శలు తగ్గాలంటే బ్యాట్ ఝులిపించాల్సిందే.పేస్ ఆల్‌రౌండర్‌గా హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే ఆడనుండగా.. అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ స్పిన్నర్లుగా ఆడనున్నారు. వికెట్ కీపర్‌గా సంజూ శాంసన్‌కు అవకాశం దక్కనుంది. హిట్టర్ గురించి ఆలోచిస్తే జితేష్ శర్మ తుది జట్టులోకి వస్తాడు. స్పెషలిస్ట్ పేస్ బౌలర్‌గా బుమ్రా ఆడనున్నాడు. ఒకవేళ అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించాలనుకుంటే కుల్దీప్ యాదవ్‌పై వేటు పడుతుంది. సౌతాఫ్రికాతో మూడో వన్డేలో కుల్దీప్ యాదవ్ మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన కనబర్చాడు. కానీ టీమ్ కాంబినేషన్‌లో భాగంగా అతను బెంచ్‌కే పరిమితమయ్యే అవకాశాలు ఉన్నాయి.టీ20 సిరీస్‌లోని మ్యాచ్‌లు టీవీలో స్టార్ స్పోర్ట్స్ ఛానెల్లో ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. ఇక ఆన్‌లైన్, మొబైల్ ఫోన్‌లలో జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానున్నాయి. జియో సిమ్ వినియోగదారులు ప్రత్యేక రిచార్జ్ ప్లాన్స్ కలిగి ఉంటే.. వారికి జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ ఉచితంగా వస్తుంది. హాట్ స్టార్ సబ్‌స్క్రిప్షన్ ఉన్నవారు మ్యాచ్‌లను ఉచితంగా చూడొచ్చు.భారత్ తుది జట్టు(అంచనా) శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ/సంజూ శాంసన్, అక్షర్ పటేల్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్/అర్ష్‌దీప్ సింగ్ భారత టీ20 టీమ్ శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ,సంజూ శాంసన్, అక్షర్ పటేల్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్. టీ20 సిరీస్ షెడ్యూల్ ఇదే.. 1. తొలి టీ20–డిసెంబర్ 9న (కటక్) 2. రెండవ టీ20–డిసెంబర్ 11న (ముల్లాన్‌పూర్) 3. మూడవ టీ20–డిసెంబర్ 14న (ధర్మశాల) 4. నాలుగవ టీ20–డిసెంబర్ 17న (లక్నో) 5. ఐదవ టీ20–డిసెంబర్ 19న (అహ్మదాబాద్)

# భారత జట్టుకు ఐసీసీ భారీ జరిమానా




భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య డిసెంబర్ 9 నుంచి ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. కాగా.. ఈ సిరీస్ ప్రారంభానికి ముందు టీమిండియాకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) భారీ షాక్ ఇచ్చింది. భారత ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో 10 శాతం జరిమానాగా విధించింది. భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరిగింది. ఈ సిరీస్‌లో భాగంగా రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో వన్డే మ్యాచ్‌లో భారత జట్టు నిర్ణీత సమయంలో తన ఓవర్ల కోటాను పూర్తి చేయలేకపోయింది. స్లో ఓవర్ రేటును నమోదు చేసినందుకు గాను ఐసీసీ చర్యలు తీసుకుంది. నిర్ణీత సమయానికి భారత్ రెండు ఓవర్లను తక్కువగా వేసినట్లు ఐసీసీ తెలిపింది. నిబంధనల ప్రకారం ఒక్కో ఓవర్‌కు 5 శాతం చొప్పున మొత్తం రెండు ఓవర్లకు గానూ 10 శాతం ఫైన్ పడింది. ఐసీసీ ఎలైట్ ప్యానెల్ మ్యాచ్ రిఫరీ రిచీ రిచర్డ్సన్ ఈ శిక్షను ఖరారు చేశారు. అయితే చేసిన తప్పును, విధించిన శిక్షను టీమిండియా కెప్టెన్ కేఎల్ రాహుల్ అంగీకరించాడని.. ఇక దీనిపై ఎలాంటి తదుపరి విచారణ ఉండదని ఐసీసీ ఓ ప్రకటనలో తెలిపింది. కాగ వన్డే సిరీస్‌ను భారత్ 2–1తో కైవసం చేసుకుంది. ఇక మంగళవారం అనగా రేపటి నుంచి ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌కు కటక్ ఆతిథ్యం ఇవ్వనుంది.

# ఐసీసీ, బీసీసీఐకి జియో హాట్‌స్టార్ షాక్

- స్ట్రీమింగ్ పార్ట్‌నర్ బాధ్యతల నుంచి నిష్క్రమణ




క్రికెట్ ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్. మరికొద్ది రోజుల్లో జరగనున్న టీ20 ప్రపంచకప్ 2026కి ముందు ఇంటర్నేషనల్ క్రికెట్ మండలి (ఐసీసీ)తో పాటు భారతీయ క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)కు షాక్ తగిలింది. ఇప్పటి వరకు టీమ్ఇండియా మ్యాచ్‌లకు స్ట్రీమింగ్ పార్ట్‌నర్‌గా ఉన్న జియోహాట్‌స్టార్.. ఇప్పుడు ఆ బాధ్యతల నుంచి తప్పుకోనున్నట్లు వార్తలు వస్తున్నాయి. రాబోయే %ు%20 ప్రపంచ కప్ 2026కి ముందు జియోహాట్‌స్టార్ తన ఐసీసీ ఇండియా బ్రాడ్‌కాస్టింగ్ హక్కుల ఒప్పందం నుంచి ముందుగానే వైదొలగాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. దీంతో టీ20 వరల్డ్ కప్ కోసం ఐసీసీ ఇప్పుడు కొత్త భాగస్వాములను వెతకాల్సి ఉంది. తాజా వెలువడిన ఓ మీడియా నివేదిక ప్రకారం.. టీమ్ఇండియా మ్యాచ్‌లకు బ్రాడ్‌కాస్టింగ్ పార్ట్‌నర్‌గా ఉన్న జియోహాట్‌స్టార్.. భారీ ఆర్థిక నష్టాల కారణంగా నాలుగేళ్ల హక్కు ఒప్పందాలను మరో రెండేళ్ల ఉండగానే పక్కకి తప్పుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ విషయాన్ని జియో హాట్‌స్టార్ ఐసీసీకి తెలియజేసిందట. దీనికి ప్రత్యామ్నాయంగా కొన్ని బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీలను సంప్రదించినా వాటి నుంచి ఎలాంటి స్పందన రాలేదని తెలుస్తోంది. దీంతో 2026–29 ఏడాదికి భారతదేశ మీడియా హక్కుల కోసం ఐసీసీ కొత్త బిడ్డింగ్ సైకిల్‌ను ప్రారంభించిందని, దాదాపు 2.4 బిలియన్ డాలర్ల కోసం చూస్తుందని నివేదిక పేర్కొంది. ఈ హక్కుల కోసం సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్స్ ఇండియా, నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వీడియోలను ఓటీటీ వేదికలను స్ట్రీమింగ్ భాగస్వామిగా సంప్రదించినట్లు సమాచారం. కానీ, ఐసీసీ పెట్టిన భాగస్వామ్య ఖర్చు కారణంగా ఆయా ఓటీటీ సంస్థలు వెనుకాడుతున్నాయని తెలుస్తోంది. ఇదే నిజమైతే..ఇప్పుడీ వార్త ఐసీసీని ఇబ్బందుల్లోకి నెట్టినట్లే. ఎందుకంటే రాబోయే టీ20 ప్రపంచ కప్‌కు ఇంకా మూడు నెలల సమయం మాత్రమే ఉంది. అయితే ఈ విషయంపై అత్యున్నత క్రికెట్ బోర్డు లేదా జియోస్టార్ అధికారికంగా ఏమీ ప్రకటించలేదు. కొద్దిరోజుల్లో ప్రారంభం కానున్న భారత్ , దక్షిణాఫ్రికా టీ20 సిరీస్‌ను బ్రాడ్‌కాస్టింగ్ చేసేందుకు జియో హాట్‌స్టార్ సిద్ధమవుతోంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో భాగంగా ముందుగా ఆడిన లీగ్ మ్యాచ్‌ల ఫలితాల ద్వారా ఒక్కో గ్రూప్ నుంచి మొదటి రెండు జట్లు తదుపరి రౌండ్‌కు చేరుకుంటాయి. ఆ రౌండ్ తర్వాత సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి.

# టెస్ట్, టీ20ల్లోకి షకీబ్ అల్ హసన్ రీఎంట్రీ

బంగ్లాదేశ్ క్రికెటర్ షకీబ్ అల్ హసన్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. టెస్ట్, టీ20 క్రికెట్ నుంచి తన రిటైర్మెంట్?ను ఉపసంహరించుకున్నాడు. మూడు ఫార్మాట్లలోనూ జాతీయ జట్టుకు ఆడాలని కోరుకుంటున్నట్లు షకీబ్ తెలిపాడు. గతేడాది టెస్ట్, టీ20 క్రికెట్ నుంచి షకీబ్ రిటైర్మెంట్ ప్రకటించాడు. తాజాగా ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాడు. ఈ మేరకు ఓ పాడ్?కాస్ట్?లో వెల్లడించాడు.తాను అధికారికంగా అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్ కాలేదని బంగ్లా మాజీ కెప్టెన్ షకీబుల్ హసన్ వ్యాఖ్యానించాడు. ఈ విషయాన్ని మొదటిసారి వెల్లడిస్తున్నానని అన్నాడు. బంగ్లాదేశ్?కు తిరిగి వెళ్లి వన్డే, టెస్ట్, టీ20 పూర్తి సిరీస్ ఆడి, రిటైర్ కావడమే తన ప్రణాళిక అని చెప్పాడు. "నా ఉద్దేశ్యం ఏమిటంటే నేను అన్ని ఫార్మాట్లలో సిరీస్ ఆడి రిటైర్ అవ్వాలనుకుంటున్నాను. నేను బంగ్లా జట్టులోకి తిరిగి రావడంపై ఆశాజనకంగా ఉన్నాను. అందుకే నేను టీ20 లీగ్స్ ఆడుతున్నాను. నా రీఎంట్రీ ఉంటుందని భావిస్తున్నాను. అభిమానులు నాకు ఎప్పుడూ మద్దతు ఇచ్చారు. వారికి కృతజ్ఞతగా సొంతగడ్డపై ఒక సిరీస్ ఆడి గౌరవంగా వీడ్కోలు చెప్పాలని ఉంది. ఆ సిరీస్‌లో నేను బాగా ఆడానా? లేదా? అన్నది ముఖ్యం కానే కాదు. ఫ్యాన్స్ ఏదైనా తిరిగి ఇవ్వాలన్నదే నా కోరిక." అని షకీబ్ చెప్పాడు.బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ షకీబ్ అల్ హసన్‌పై ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈబీసీ) కొన్నాళ్ల క్రితం నిషేధం విధించింది. ఇంగ్లాండ్?లో జరిగే పోటీల్లో బౌలింగ్ చేయకుండా షకీబ్?పై వేటు వేసింది. గతేడాది సెప్టెంబర్‌లో కౌంటీ ఛాంపియన్ షిప్‌లో సర్రే తరపున బరిలోకి దిగాడు షకీబ్. ఓ మ్యాచ్‌లో బౌలింగ్ యాక్షన్‌పై ఫీల్డ్ అంపైర్ అభ్యంతరం వ్యక్తం చేయడంతో వివాదం మొదలైంది. దీంతో విచారణ చేపట్టిన ఈసీబీ షకీబ్?పై చర్యలకు ఉపక్రమించింది. ఆ తర్వాత వెంటనే అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) కూడా షకీబ్?పై బ్యాన్ విధించింది. ఇదే విషయంపైనా పాడ్ కాస్ట్?లో షకీబ్ స్పందించాడు.కౌంటీ ఛాంపియన్ షిప్?లో సర్రే తరపున ఆడుతున్నప్పుడు తాను కొంచెం ఉద్దేశపూర్వకంగానే చట్టవిరుద్ధమైన బౌలింగ్ యాక్షన్?తో బౌలింగ్ చేశానని షకీబ్ అల్ హసన్ వెల్లడించాడు. "నా కెరీర్‌లో టెస్ట్ మ్యాచ్??లో నేను ఎప్పుడూ 70 ఓవర్లు బౌలింగ్ చేయలేదు. నేను టౌంటన్‌లో సోమర్ సెట్‌తో జరిగిన నాలుగు రోజుల మ్యాచ్?లో బాగా అలసిపోయాను. ఉద్దేశపూర్వకంగా అలాంటి బౌలింగ్ యాక్షన్?తో బౌలింగ్ చేశాను." అని షకీబ్ చెప్పాడు.గతేడాది బంగ్లాదేశ్‌లో అవామీ లీగ్ ప్రభుత్వం అధికారం కోల్పోయింది. అయితే 2024 మే నుంచి షకీబ్ అల్ హసన్ ఆ దేశానికి తిరిగి వెళ్లకపోవడం గమనార్హం. అందుకు ప్రధాన కారణం అవామీ లీగ్ మాజీ ఎంపీ అయిన షకీబ్?పై హత్య కేసులో ఎఫ్ఐఆర్ నమోదు కావడమే. అయితే షకీబ్ పాకిస్థాన్, భారత్?లో టెస్ట్ మ్యాచ్?లు ఆడాడు. కాన్పూర్‌లో భారత్‌తో జరిగిన రెండో టెస్ట్‌లో అతడు చివరిసారిగా బరిలోకి దిగాడు. ఆ తర్వాత బంగ్లాదేశ్ తరఫున అంతర్జాతీయ క్రికెట్లో బరిలో దిగలేదు.38 ఏళ్ల షకిబ్ అల్ హసన్ బంగ్లాదేశ్ తరఫున 71 టెస్టుల్లో 4609 పరుగులు చేశాడు. అందులో ఐదు శతకాలు, 31 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే టెస్టు క్రికెట్?లో 242 వికెట్లు తీశాడు. 247 వన్డేల్లో 7570 పరుగులు బాదాడు. 317 వికెట్లు పడగొట్టాడు. 129 టీ20ల్లో 2551 రన్స్, 149 వికెట్లు చేజిక్కించుకున్నాడు.



# నెట్స్‌లో స్మృతి మంధాన బ్యాటింగ్ ప్రాక్టీస్

టీమిండియా స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన తన వ్యక్తిగత జీవితంలో జరిగిన ఒక ఊహించని పరిణామాన్ని పక్కనపెట్టి, దేశం కోసం తిరిగి మైదానంలోకి దిగారు. సంగీత దర్శకుడు పలాష్ ముచ్చల్‌తో జరగాల్సిన తన వివాహం రద్దయినట్లు ప్రకటించిన మరుసటి రోజే ఆమె క్రికెట్ ప్రాక్టీస్ మొదలుపెట్టి అందరినీ ఆశ్చర్యపరిచింది. స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్‌ల వివాహం నవంబర్ 23న జరగాల్సి ఉండగా, స్మృతి తండ్రి అనారోగ్యం కారణంగా వాయిదా పడింది. అయితే, తాజాగా ఈ పెళ్లి పూర్తిగా రద్దయినట్లు స్మృతి సోషల్ మీడియా ద్వారా ధృవీకరించిన సంగతి తెలిసిందే. "నా పెళ్లి ఆగిపోయింది. ఈ విషయాన్ని ఇక్కడితో ముగించాలనుకుంటున్నాను. దయచేసి మా కుటుంబాల ప్రైవసీని గౌరవించండి" అని ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో కోరారు. ఈ వ్యక్తిగత బాధ నుంచి తేరుకోవడానికి సమయం తీసుకోకుండా, స్మృతి వెంటనే తన కర్తవ్యానికి ప్రాధాన్యత ఇచ్చారు. డిసెంబర్ 21 నుంచి శ్రీలంకతో ప్రారంభం కానున్న 5 మ్యాచ్‌ల టి20 సిరీస్ కోసం ఆమె నెట్స్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తూ కనిపించింది."నన్ను నడిపించేది దేశమే. అత్యున్నత స్థాయిలో నా దేశానికి ప్రాతినిధ్యం వహించడమే నాకు ముఖ్యం. సాధ్యమైనంత కాలం భారత్ తరపున ఆడి ట్రోఫీలు గెలవడమే నా లక్ష్యం," అని స్మృతి తన అంకితభావాన్ని చాటుకుంది.వ్యక్తిగత జీవితంలో క్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పటికీ, ఆటపై ఆమెకున్న నిబద్ధతను చూసి అభిమానులు, క్రికెట్ వర్గాలు ఆమెను ప్రశంసిస్తున్నాయి.





# అవసరమైతే 24 గంటలు పనిచేయడానికైనా సిద్ధం

యంగ్ హీరోయిన్ కృతి శెట్టి, సినిమా రంగంలో పని గంటలపై జరుగుతున్న చర్చపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొందరు నటీమణులు రోజుకు 8 గంటలు మాత్రమే పనిచేస్తామని చెప్పడంపై తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించారు. సినిమా పరిశ్రమలో అందరికీ ఒకేరకమైన నియమాలు వర్తించవని, పని గంటలనేది పూర్తిగా వ్యక్తిగత నిర్ణయమని ఆమె అన్నారు.తాను నటించిన కొత్త తమిళ చిత్రం 'వా వాతియార్' ప్రమోషన్‌లో భాగంగా ఐఏఎన్ఎస్‌కు ఇచ్చిన ఓ ప్రత్యేక ఇంటర్వ్యూలో కృతి శెట్టి మాట్లాడారు. "సినిమాలో అందరి పని విధానం ఒకేలా ఉండదు. ప్రతి ఒక్కరూ విభిన్నంగా ఉంటారు. ముఖ్యంగా నటీమణులు తమ జీవనశైలి, పని విషయంలో చాలా స్పష్టతతో ఉంటారు. కాబట్టి, ఎవరికి ఏది సౌకర్యంగా ఉంటుందనే దానిపైనే ఇది ఆధారపడి ఉంటుంది" అని ఆమె వివరించారు.తన వ్యక్తిగత అభిప్రాయం గురించి చెబుతూ, "నాకు ప్రస్తుతం కుటుంబ బాధ్యతలు తక్కువ. శక్తి ఉన్నంతవరకు అవసరమైతే 24 గంటలు పనిచేయడానికైనా నేను సిద్ధం. నేను ఒక డైరెక్టర్ అనుకూల యాక్టర్‌ను. 13 గంటలు నేను సెట్‌లో ఉండాలని దర్శకుడు కోరుకుంటే కచ్చితంగా ఉంటాను. ఈ సినిమా షూటింగ్ సమయంలో ఒకేసారి హైదరాబాద్, చెన్నైలలో డబుల్ షిఫ్టులు కూడా చేశాను. అయితే, ఎవరైనా తక్కువ గంటలు పనిచేస్తామంటే దాన్ని నేను తప్పుగా చూడను... అది వారి అభిప్రాయం" అని కృతి పేర్కొన్నారు.

పని గంటల విషయంలో నటీనటులు, దర్శకనిర్మాతలు ముందే మాట్లాడుకుంటే ఎలాంటి సమస్యలు రావని ఆమె సూచించారు. "ఒక నటి ఎన్ని గంటలు పనిచేయగలదో ముందే దర్శకనిర్మాతలకు తెలిస్తే, అందుకు అనుగుణంగా ప్రణాళిక వేసుకుంటారు. లేదంటే మరో నటిని ఎంచుకుంటారు. కాబట్టి, ముందస్తు చర్చలే ఈ సమస్యకు ఉత్తమ పరిష్కారం" అని కృతి శెట్టి తన అభిప్రాయాన్ని తెలిపారు.

## దూసుకుపోతున్న 'దురంధర్' .. 3 రోజుల్లో 100 కోట్లు!



బాలీవుడ్ సినిమా ఒకటి ఇప్పుడు బాక్సాఫీస్ ను ఒక ఊపు ఊపేస్తోంది. యాక్షన్ సినిమాలను ఇష్టపడేవారు ఈ సినిమాను గురించే మాట్లాడుకుంటున్నారు. అంతగా వాళ్లను ఆకట్టుకున్న సినిమానే 'దురంధర్'. రణ్ వీర్ సింగ్ కథానాయకుడిగా నటించిన ఈ సినిమాకి ఆదిత్య ధర్ దర్శకత్వం వహించాడు. టైటిల్ తోనే ఈ సినిమా అందరిలోను ఆసక్తిని పెంచుతూ వెళ్లింది. పోస్టర్స్ తోనే ఈ సినిమాపై అంచనాలు .. నమ్మకాలు పెరుగుతూ వెళ్లాయి.

అలాంటి ఈ సినిమా ఈ నెల 5వ తేదీన భారీ స్థాయిలో విడుదలైంది. తొలి ఆటతోనే ఈ సినిమా హిట్ టాక్ ను తెచ్చుకుంది. యాక్షన్ డ్రామా ఆడియన్స్ కి ఒక రేంజ్ లో కనెక్ట్ అయిందనే టాక్ వినిపించింది. టాక్ కి తగినట్టుగానే రోజు రోజుకీ వసూళ్లు పెరుగుతూ వెళ్లాయి. అలా వీకెండ్ పూర్తయ్యేనాటికి ఈ సినిమా 118 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ప్రపంచవ్యాప్తంగా చూసుకుంటే ఈ సంఖ్య మరింత పెరుగుతుంది.

రణ్ వీర్ ఇంతకు ముందు చేసిన సినిమాలలో, 'పద్మావత్' .. 'సింబా' సినిమాలు తొలి మూడు రోజులలో 75 కోట్ల వసూళ్లను దాటాయి. ఆ రెండు సినిమాల వసూళ్లను అధిగమిస్తూ, ఈ సినిమా 100 కోట్ల వసూళ్లను దాటేయడం విశేషం. ఈ సినిమా జోరు చూస్తుంటే మరిన్ని రికార్డులను దక్కించుకునే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ప్రత్యేకమైన ఆకర్షణగా ఈ సినిమాలో సంజయ్ దత్ .. అర్జున్ రాంపాల్ .. అక్షయ్ ఖన్నా .. సారా అర్జున్ కనిపించనున్నారు. ఈ సినిమా ఓటీటీ హక్కులను భారీ రేటుకు 'నెట్ ఫ్లిక్స్' వారు దక్కించుకున్నట్టుగా తెలుస్తోంది.

## టాలీవుడ్ లోకి హీరోగా ఎంట్రీ ఇస్తున్న నివేదా థామస్ సోదరుడు




టాలీవుడ్‌లో మరో నూతన కథానాయకుడు అడుగుపెడుతున్నాడు. 'జై లవకుశ', 'జెంటిల్ మెన్' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటి నివేదా థామస్ సోదరుడు నిఖిల్ థామస్ హీరోగా పరిచయం కాబోతున్నాడు. ఆయన నటిస్తున్న తొలి చిత్రానికి 'బెంగళూరు మహానగరంలో బాలక' అనే విభిన్నమైన టైటిల్‌ను ఖరారు చేస్తూ, చిత్రబృందం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది.

మహి – రాజ్ దర్శక ద్వయం ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. బెంగళూరు నేపథ్యంలో సాగే ఈ కథకు సంబంధించిన పోస్టర్‌ను ఆసక్తికరంగా తీర్చిదిద్దారు. పవన్ కల్యాణ్ 'పంజా' సినిమా ఫస్ట్ లుక్, సత్యం కంప్యూటర్స్, 'కొలవెరి డి' పాట వంటి అంశాలను పోస్టర్‌పై పొందుపరచడంతో ఇది ఒకప్పటి కాలాన్ని ప్రతిబింబించే కథగా తెలుస్తోంది. సయా క్రియేషన్స్, ఫాల్కన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై అఖిల్ యమ్మన్నగారి, ఎంఎస్ఎన్ మూర్తి, సీహెచ్ వీ శర్మ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

ఈ చిత్రానికి సాంకేతిక బృందం కూడా బలంగా ఉంది. ఇటీవల విజయవంతమైన 'మ్యాడ్', 'జాతిరత్నాలు' చిత్రాలకు రచయితగా పనిచేసిన ప్రవీణ్ పట్టు స్క్రీన్‌ప్లే, సంభాషణలు అందిస్తుండటం విశేషం. విశ్వదీప్ సంగీతం సమకూరుస్తుండగా, మల్లు నాయక్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. త్వరలోనే సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని నిర్మాతలు తెలిపారు.

## 20 నిముషాల పాటు వెంకీ సందడి

### దర్శకుడు అనిల్ రావిపూడి

టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం మన శంకర వర ప్రసాద్ గారు. 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ చిత్రాన్ని అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్నాడు. నయనతార ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. వెంకటేశ్ కామియో రోల్ చేస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీలో వెంకీ, చిరు పాటకు సంబంధించిన వార్తతో సినిమాపై అంచనాలు పెరిగి పోతున్నాయి. ఈ చిత్రంలో వెంకటేశ్ ఎంతసేపు కనిపించబోతున్నాడనే దానిపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాన్ని షేర్ చేశాడు అనిల్ రావిపూడి. వెంకటేశ్ ఇందులో సుమారు 20 నిమిషాలు కనిపిస్తాడని చెప్పాడు. అంతేకాదు క్లైమాక్స్‌లో చిరంజీవి, వెంకటేశ్ మధ్య వచ్చే సన్నివేశాలు చాలా ఎంటర్‌టైనింగ్‌గా సాగుతాయని క్లారిటీ ఇచ్చేశాడు. ఈ కామెంట్స్‌తో మూవీ లవర్స్‌కు ఫుల్ మీల్స్ వినోదాన్ని గ్యారంటీ అని చెప్పకనే చెబుతున్నాడు అనిల్ రావిపూడి.



ఇప్పటికే మన శంకర వర ప్రసాద్ గారు నుంచి రిలీజ్ చేసిన మీసాల పిల్ల సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతుండగా.. శశిరేఖ సాంగ్ కూడా మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. ఈ చిత్రంలో వీటీవీ గణెశ్, కేథరిన్ థ్రెసా, హర్షవర్ధన్, రేవంత్ భీమల కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వెంకటేశ్ ఎక్స్‌టెండెడ్ క్యామియో పాత్ర మరింత హైలైట్ కానుందని తాజాగా దర్శకుడు అనిల్ రావిపూడి వెల్లడించారు. ఓ తాజా ఇంటర్వ్యూలో మాట్లాడిన అనిల్ రావిపూడి, వెంకటేష్ పాత్ర చాలా ఆసక్తికరంగా ఉంటుందని, కేవలం గెస్ట్ అప్పియరెన్స్ మాత్రమే కాకుండా 20 నిమిషాలపాటు ప్రేక్షకులను పూర్తిగా ఎంటర్‌టైన్ చేస్తాడని స్పష్టంచేశారు.ఇటీవల వెంకటేష్ ఒక పాట షూట్ కూడా పూర్తి చేశారు. వెంకీ ఎంట్రీతో సినిమా హాస్యభరిత వాతావరణం మరింత పెరిగేలా ఉన్నట్లు తెలుస్తోంది. ఇద్దరు స్టార్లు కలిసి కనిపించడం చాలా అరుదుగా జరిగే విషయం కావడంతో, ఈ కాంబినేషన్ స్క్రీన్‌పై సూపర్ ఎనర్జీ క్రియేట్ చేయనుంది. చాలా రోజుల తర్వాత మళ్లీ పూర్తిస్థాయి కామెడీ సినిమాతో వస్తున్నందుకు చిరంజీవి కూడా ఉత్సాహంగా కనిపిస్తున్నారు.చిరంజీవి కుమార్తె సుస్మిత కొణిదెల, సాహు గారపాటి సంయుక్తంగా ఈ భారీ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు. ఈ మూవీని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండగా.. రిలీజ్ డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

## హారర్ మూవీ ఈషా ట్రైలర్ విడుదల

ఇటీవలే లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి సూపర్‌హిట్ కల్ట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించారు బన్నీవాస్, వంశీ నందిపాటి. ఈ కాంబో తాజాగా 'ఈషా' పేరుతో ఓ హారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతుంది. రాజు వెడ్స్ రాంబాయి ఫేం అఖిల్‌రాజ్‌తోపాటు త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ మూవీలో హెబ్బాపటేల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్నిడిసెంబర్ 12న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. శ్రీనివాస్ మన్నె దర్శకత్వం వహించిన ఈ మూవీ ట్రైలర్‌ను లాంచ్ చేశారు మేకర్స్. ఈ ట్రైలర్‌ను గమనిస్తే.. ఇప్పటి వరకు వచ్చిన రెగ్యులర్ హారర్ థ్రిల్లర్ జానర్‌లో ఇదొక ఆసక్తికరమైన పాయింట్‌తో అల్లుకున్న భయపెట్టే కథ అనిపిస్తుంది. సినిమా రెగ్యులర్ హారర్ ఫార్ములాకు భిన్నంగా ఉండేలా కనిపిస్తుంది. మీరు ఊహించని చీకటి ప్రపంచం మరొకటి ఉంది అని ట్రైలర్ ఆసక్తికరంగా మొదలవుతుంది. ఈ ట్రైలర్‌ను చూస్తుంటే ప్రేక్షకులు ఉలిక్కిపడే ట్విస్ట్‌లు పుష్కలంగా ఉన్నాయని పిస్తుంది. దెయ్యాలు, ఆత్మలు లేవని బలంగా నమ్మే స్నేహితుల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను, దొంగ బాబాలను ఎక్స్ పోజ్ చేయడానికి బయలుదేరిన వీరికి, బాబ్లూ పృథ్వీరాజ్ రూపంలో ఒక సవాలు ఎదురవుతుంది. 'ఆత్మలు ఉన్నాయని నిరూపిస్తే..' అంటూ ఆయన విసిరే ఛాలెంజ్ తో వీరు ఒక చీకటి ప్రపంచంలోకి అడుగుపెడతారు. సైన్స్‌కు, అతీంద్రియ శక్తులకు మధ్య జరిగే క్లాష్ దీన్ని ఆసక్తికరంగా మలిచారు. ట్రైలర్‌లోని విజువల్స్ చాలా వరకు బ్లూ అండ్ డార్క్ థీమ్‌లో సాగాయి. ముఖ్యంగా ఆ పాడుబడిన బంగ్లా, అక్కడ నేల మీద వేసి ఉన్న యంత్రాలు, క్షుద్ర పూజల సెటప్ సినిమాలోని మూడ్ ని ఎలివేట్ చేశాయి.కెమెరామెన్ సంతోష్ లైటింగ్ వాడిన విధానం, దానికి ఆర్ఆర్ ధ్రువన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తోడై కొన్ని చోట్ల ఉలిక్కిపడేలా చేశాయి



## లైంగిక దాడి కేసులో నటుడు దిలీప్ ను నిర్దోషిగా తేల్చిన కోర్టు



మలయాళ ఇండస్ట్రీలో సంచలనం సృష్టించిన లైంగిక వేధింపుల కేసులో ప్రముఖ నటుడు దిలీప్ ను కోర్టు నిర్దోషిగా తేల్చింది. ఇప్పటికే బెయిల్ పై బయట ఉన్న నటుడికి ఈ తీర్పుతో ఊరట లభించింది. 2017లో దిలీప్ తనపై లైంగిక దాడికి పాల్పడ్డాడని ప్రముఖ నటి ఫిర్యాదు చేయడం ఇండస్ట్రీని కుదిపేసింది. నటి ఫిర్యాదుతో దిలీప్ ను అరెస్ట్ చేసిన పోలీసులు.. ఆయనను జైలుకు తరలించారు. తర్వాత న్యాయస్థానాన్ని ఆశ్రయించిన దిలీప్ బెయిల్ పై విడుదలయ్యారు. తాజాగా కేరళలోని ఎర్నాకుళం కోర్టు ఈ రోజు తీర్పును వెలువరిస్తూ దిలీప్ ను నిర్దోషిగా ప్రకటించింది.2017 ఫిబ్రవరి 17న ప్రముఖ మలయాళ నటి త్రిసూర్ నుంచి కొచ్చికి కారులో ప్రయాణిస్తుండగా కొందరు దుండగులు ఆమె వాహనాన్ని అడ్డగించారు. కదులుతున్న కారులోనే ఆమెను రెండు గంటలపాటు లైంగికంగా వేధించారు. ఈ దాడిని వీడియో తీసి, ఆమెను అవమానించేందుకు ప్రధాన నిందితుడు 'పల్సర్' సునీల్ (పల్సర్ సునీ) ప్రయత్నించాడు. ఇందుకోసం రూ.1.5 కోట్లకు సునీల్ బృందంతో నటుడు దిలీప్ డీల్ కుదుర్చుకున్నారని ఆరోపణలు వచ్చాయి.